

కొంటె ప్రశ్నలకు డా॥సుదర్శన్ తుంటరి జవాబులు

తలిశెట్టి రామారావు అవార్డు కార్టూన్ పోటీ ఫలితాలు

ఈ కార్టూన్ పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులందరికీ అభినందనలు.
-సంపాదకులు

మొదటి బహుమతి రూ.2000/-లు పొందిన కార్టూన్



రెండవ బహుమతి రూ.1000/-లు పొందిన కార్టూన్



న్యాయనిర్ణేతలు:శ్రీయుతులు చంద్ర,శంకు.

విశిష్ట బహుమతులు పొందిన కార్టూన్లు 16,17,18 పేజీల్లో...

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

మే-2013

Publisher&Editor : Ramu.P
Associate Editor : Sudharani.P
Cartoon Editor : A.V.M
Well Wishers : Tanikella Bharani
Jaydev
Mallik
Full'Pillar : Bnim
Designing : Creative Graphix
Creative Team : Tumbali Sivaji
T.Chandra Sekhar
Rampa
Surya Dubey
P.V.Narayana
Ramsheshu
P.Priyatham
Mallikarjun.U
Helper : Raviteja.S
Address : HASYANANDAM,
#8-215/4,
Near Ramalayam,
Po:YERRABALEM
Pin 522 503,
Mangalagiri Mandal,
Guntur dist.
Ph : 9849630637

email: hasyanandam @yahoo.com

Hyderabad &
Telangana Marketing: Charminar News Agency,
1-6-176/1, M.G.Road,
Khandoji Bazar,
Secunderabad-3.
Ph:9346515813
And : Shams News Agency,
Abids, Hyderabad.
Ph:040-30680840/41



హాయ్... సానందంగా...

హాస్యానందం ఆప్తులకు,అభిమానులకు...
హాస్యాభివందనాలు.
తొలి తెలుగు కార్టూనిస్ట్ శ్రీ తలిశెట్టి రామారావు జయంతి మే-20న తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా హాస్యానందం, క్రోక్విల్ అకాడమీ, ముఖీమీడియా సంయుక్తంగా నిర్వహించిన కార్టూన్ పోటీలకు పోటీపడి పాల్గొన్న తీరు మన కార్టూనిస్ట్‌ల ఉత్సాహాన్ని ఋజువు చేసింది.

కార్టూనిస్ట్‌లందరకీ కృతజ్ఞతలు.

తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా హాస్యానందంలో ప్రచురించిన కార్టూనిస్ట్‌ల కార్టూన్లతో 'హాస్యానందాలు' అనే సంకలనం విడుదల చేయ సంకల్పించింది హాస్యానందం.

ఇక ఈ సంచిక సమ్మర్ స్పెషల్‌గా రూపుదిద్దుకోవ డానికి ఎప్పట్లానే తమ అభిమానాన్ని, రచనలతో... కార్టూన్లతో... చాటిచెప్పిన హాస్యానందం అభిమానులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.


ఈ సంచికని ఎక్కువగా కార్టూన్లతోనే రూపొందిం చడం జరిగింది. ఎండల్ని ఎండగట్టే ఈ కార్టూన్లని ఆస్వాదిస్తూ... ఆనందిస్తారని ఆశిస్తూ...
అందరూ కలసిమెలసి... హాయిగా...
ఆనందంగా...ఆరోగ్యంగా... వుండాలని కోరుకుంటూ...


-రాము.పి
(ఎడిటర్)

ఎక్కడ ఏ నవ్వులున్నాయో....


12


27


45




అట్టహాసిని: కాజల్

కార్టూన్: ఆకుండి సాయిరాం

కార్టూన్లు...

మన జనాలు



తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం

ఇంటిమేషన్ & ఇన్విటేషన్

తొలి తెలుగు కార్టూనిస్ట్ శ్రీ తలిశెట్టి రామారావు జయంతి రోజున
అనగా **మే,20, 2013** సాయంత్రం **5.30ని॥లకు**

తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ సంబరాలు!

నిర్వహణ: **సమైక్య భారతి**

సభాస్థలి: రవీంద్రభారతి మినీహాల్, హైదరాబాద్

ముఖ్య అతిథులు: కార్టూనిస్టులు, కార్టూనిష్టులు, హాస్యప్రియులైన సినీ కళాకారులు ఇంకా తలిశెట్టి రామారావుగారి బంధువులు.

ఈ వేడుకలో ఆవిష్కరణలు:

శ్రీ తలిశెట్టి రామారావుగారి **భారతీయ చిత్రకళ**
(రమణారెడ్డి ముళ్ళంగి సంకలనం)

హాస్యానందాలు- హాస్యానందం వెలువరుస్తున్న
కార్టూన్ ప్రత్యేక సంకలనం.

హాస్యానందం, ఆంధ్రప్రదేశ్ క్రోక్విల్ అకాడమీ,
ముఖీమీడియా సంయుక్తంగా నిర్వహించిన
శ్రీ తలిశెట్టి రామారావు అవార్డ్ పోటీలో విజేతలకు

బహుమతి ప్రదానం!

కార్టూన్ల ప్రదర్శన

ఇన్విటేషన్ కార్డులు అతి త్వరలో... మెయిల్ ద్వారా!
(మెయిల్ ఐడీ పంపాలండోయ్!)



రీ సౌండ్....



బాపుగారికి 'పద్మశ్రీ' పురస్కారం

బాపుగారికి పద్మశ్రీ పురస్కార సందర్భంగా 'హాస్యానందం' అందించిన ప్రత్యేక సంచిక అమోఘంగా వుంది. ఎంపిక చేసిన బొమ్మలు కూడా ఎంతో ఆనందం కలిగించాయి. ఎడిటర్ రాముగారికి మా ధన్యవాదములు.

అయితే ప్రక్క బొమ్మలో సీతామహాలక్ష్మికి వచ్చిన సందేహం కోట్లమంది తెలుగువారికి కూడా వచ్చే ఉంటుంది. నామటుకు నాకు ఈ పురస్కారం 'పద్మశ్రీ బిరుదుకు' గాని; బాపుగారికి కాదు. నాకు వారిని ఇది అభినందించదగ్గ విషయం కూడా కాదని అనిపించింది. కానీ రాష్ట్రపతి చేతుల మీదుగా వయోభారంతో కూడా ఆ పురస్కారం అందుకుంటున్న బాపుగారిని టి.వి.లో చూసి నా మనసు మార్చుకున్నాను. ఆయన స్థితప్రజ్ఞుడు. కాబట్టి సంఘం ఇచ్చే గౌరవాలకి అతీతుడైనా, పురస్కారాన్ని మాత్రం హుందాగానే స్వీకరించారు. పురస్కారాలు కూడా ఆయనకు కొత్త కాదు. ఆయన ప్రతిభని పురస్కారాలతో కొలవాలనుకోవడం సముద్రాన్ని బిందెలతోను, సూర్యకాంతిని కొవ్వొత్తులతోనూ కొలవదలచుకోవడమే అవుతుంది.

సీతమ్మ ప్రశ్నకు శ్రీ రాముని సమాధానం గురించి ఆలోచించాను. బహుశా ఆయన కరుణను పొందిన ప్రతిభావంతులు నాటి పోతన, రామదాసు, త్యాగరాజు నుండి నేటి **'సత్తిరాజు'** వరకు ఎవరూ పురస్కారాలతో సంబంధం లేకుండానే జీవించారు. వారు రామదూతలై ఆయన సేవలో తెలుగువారిగా పుట్టి ఆ క్రమంలోనే సౌరభాలు నింపిన పద్యాలు, కీర్తనలు, గాత్రములు, చిత్రముల ద్వారా శ్రీరాముణ్ణి అంతకన్నా వేరెవరూ ఎక్కువగా కీర్తించలేనట్లుగా సేవించారు.

తెలుగు వాళ్ళ ప్రతిభను పక్క రాష్ట్రాల వారు గుర్తించడానికి 60 ఏళ్ళు పట్టింది. పద్మశ్రీని కూడ వారి 'కోటా' ద్వారానే ఇవ్వబడింది. కాని మన ప్రభువులకు ఈనాటికీ ఆ విజ్ఞత, విచక్షణా జ్ఞానం వున్నట్లు కనిపించడం లేదు.

ఇది ఒక ఎత్తైతే నేడు మనం త్యాగరాజు, అన్నమయ్య, రామదాసు ఉత్సవాలను మాత్రం ఘనంగా చేసుకుంటూ కేరింతలు కొడుతున్నాం. మహనీయులను వారి జీవితకాలంలో ఆదరించలేని సంఘం ఏనాటికీ పురోగతి సాధించదు. ప్రతిభను పైకి తీసుకు రావాలంటే దానిని గుర్తించి కీర్తించగలిగే శక్తి కూడా మన పెద్దలలో వుండాలి. ఆనాటి శ్రీకృష్ణదేవరాయలు లాంటి ప్రభువులు దీనికి ఉదాహరణ.

ఇంకొక విషయం ప్రస్తావిస్తే మన జాతిపిత 'బాపూ' (గాంధీగారు) గురించి 'అటెన్‌బరో' అనే పాశ్చాత్యుని చలనచిత్రం చూసి మనం చప్పట్లు కొట్టాం. మన గాంధీ గారే కదా అని కాలర్లు ఎత్తుకుని ప్రతి స్వాతంత్ర్య దినం నాడు ఆ చలనచిత్రాన్ని చూసి కళ్ళు నులుపుకొని చేతులు దులుపుకుంటూ దేశభక్తులమైపోతున్నాం.

నా 72 ఏళ్ళ జీవితంలో 62 ఏళ్ళు బాపుగారి చిత్రాలు చూడడం, ఆనందించడం, విశ్లేషించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడంలోనే గడిచాయి. ఆయనకు సమకాలికులమైనందుకు ఆ శ్రీరామునికి శత కోటి నమస్కారాలు చెప్పుకోవాలి. 'శ్రీరాముని పాద'పద్మముల'కు అంకితమైన బాపు గారికి 'పద్మశ్రీ' ఒక లెక్కలోనికి రాదు.

అయితే మౌనం వహించిన శ్రీరామచంద్రమూర్తి బాపుగారికి అష్టైశ్వర్యములు, ఆయురారోగ్యములు యిచ్చి వారి ద్వారా యింకెన్ని సేవలు అందుకోబోతున్నారో వేచిచూద్దాం!

– కె.వి.భీమారావు, హైదరాబాద్

పద్మశ్రీ శ్రీ బాపుగారి ప్రత్యేక సంచికగా వచ్చిన హాస్యానందం చాలా ముచ్చటగా వుంది. శ్రీ బాపుగారికి పద్మశ్రీ రావటం ప్రతి తెలుగువాడికి ఆనందం... పండుగ... సంబరం!

పద్మశ్రీ రావటం బాగా ఆలస్యమయ్యింది.పద్మశ్రీ కంటే పెద్ద అవార్డు వచ్చుంటే శ్రీబాపుగార్ని సముచితంగా గౌరవించినట్లుండేది.


తెలుగునాడులో బొమ్మలు, కార్టూన్లు నేర్చుకునేవాళ్ళకు పరోక్షంగా తొలిగురువు శ్రీబాపుగారే!

అచ్చమైన తెలుగు గీతల 'బ్రహ్మ' శ్రీబాపుగారిని త్వరలోనే మరింత పెద్ద అవార్డుతో భారత ప్రభుత్వం సత్కరించి గౌరవించాలని కోరుకుంటూ వారి పాదపద్మాలకు నమస్కారములతో...

–గోపాలకృష్ణ, కార్టూనిస్ట్



కొంటె ప్రశ్నలకు- ప్రముఖ హాస్య నటులు సుదర్శనం తుంటరి జవాబులు







✦ మీరు విగ్గెందుకు పెట్టుకోరు?

అబ్బా! ప్రతి పూజా గణపతి పూజతో మొదలైనట్టు నా ప్రతి ఇంటర్వ్యూ ఇలా 'గుండు'తోనే మొదలౌతోందేంటండీ బాబూ!... అయినా విగ్గెట్టుకుంటే 'విగ్గు' సుదర్శనం అంటారనీ...

✦ మీరు రాస్తూ వుంటారని తెలిసింది. 'రాయిస్తే' రాస్తారా?

ఏదో ఒక 'రాయి'స్తే రాయను! నాలుగు రాళ్ళిస్తే రాస్తాను!!




✦ ఇండస్ట్రీలో 'ఇగో' లెక్కువని అంటారు. నిజమేనా?!

విగ్గో... విగ్గో... అని నేను గోల పెడుతుంటే ఈ 'ఇగో'ల గోలెందు కండి బాబూ! ఎవరి 'ఇగో'ల గోల వారిది.




✦ అనుభవం ఏం నేర్పింది?

ఏమీ నేర్పదు! అది బట్టతల వచ్చాక దొరికే దువ్వెన లాంటిది.



✦ మంచి ఆర్టిస్ట్‌కి.... గొప్ప ఆర్టిస్ట్‌కి తేడా ఏమిటి?

'నటన' తెలిసిన వాడు మంచి ఆర్టిస్ట్! 'నటించడం' తెలిసిన వాడు గొప్ప ఆర్టిస్ట్!!



✦ ఇండస్ట్రీలో 'పది'మంది కమెడియన్స్ ఉన్నారు కదా? మరి మీ పొజిషన్!

నా పొజిషన్ పదిమందిలో 'పది'లం!

✦ మీరు 'ఖాళీ' సమయంలో ఏం చేస్తుంటారు?

'ఖాళీ'గా ఉంటుంటాను!

✦ సినిమా చిత్రమా? విచిత్రమా?

చిత్ర విచిత్రం!

✦ ఎందుకలా.... అనుకున్నవి జరగకపోవడమా?

జరిగినవన్నీ మనం ఎప్పుడూ అనుకొని వుండకపోవడం.

✦ మీరు మొహమాటస్థులని విన్నాం... ఎంతేమిటీ?

నా బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు నేను 'డ్రా' చేసుకోవడానికి తటపటాయించే అంత!





ఏవిఎమ్

మనవాళ్ళు


షావుకార్‌గారూ!
ఒక కిలో బియ్యం ఇవ్వండి!!
అవి లేవు !!
జొన్నలు.. కిలో
స్టాకు లేదు
గోధుమలు నిండుకున్నాయి
........!
ఏవున్నాయి?! చెప్పండి మహాప్రభో... అవే కొనుక్కుంటాను!!
బాగా చవుక ధరలో వున్నాయని నా షాపు అంతా బంగారం, వెండి తో నింపేశా! అవే కొనుక్కో!!
వెండి
బంగారం
AVM



కండ్లకుంట శరత్‌చంద్ర

హాస్యచంద్ర 001



చేసే ప్రతి పనిలో కామెడీ ఉండాలనుకునే.... డిటెక్టివ్ హాస్యచంద్ర.

జనాల జీవితాలతో కామెడీగా ఆడుకునే... హీరోయిన్ తండ్రి ప్రహేళిరారావు.

హాస్యచంద్రను ప్రేమించి, అతడిని చిక్కుల్లోకి నెట్టిన...

అందాల సాఫ్ట్‌వేర్ ఇంజనియర్ సమత.

హాస్యచంద్రను తికమిక పెట్టే... రకరకాల కామెడీ జీవులు.

ఉందో లేదో తెలీని ముఖ్యమైన పాత్ర...నిర్మల.

దెయ్యాన్ని నిద్ర లేపిన దబ్బారెడ్డి.

హాస్యచంద్రకు అడ్డు తగిలే... బైకు బాషా, కంప్యూటర్ కామేశం, డాక్టర్లు, లాయర్లు, క్లర్కులు, టీచర్‌లు, గృహిణులు, రిటైర్డ్ జీవులు, పసిప్రాణులు...

కామెడీతో రచ్చ చేసే రకరకాల పాత్రలు.

జేమ్స్‌బాండ్-007 దగ్గర రకరకాల ఆయుధాలుంటాయి....

హాస్యచంద్ర 001 దగ్గర రకరకాల కామెడీ ఐడియాలుంటాయి!

డిటెక్షన్...స్టార్ట్స్....!!

వచ్చే సంచిక నుంచే....



మల్లిక్కామెడీ కథలు

నీళ్లట్యాంకరొచ్చింది- నీళ్లు పట్టుకోండి!

బసవరాజు ఈజీఛైర్‌లో కూర్చుని తీరుబడిగా న్యూస్‌పేపరు చదువుకుంటున్నాడు.

ఇంతలో అతని భార్య రత్నాబాయ్ వచ్చి అతనిముందు డ్యాన్సాడసాగింది.

ధన్‌ధన్‌మని శబ్దం అవుతుంటే ఏంట్రా నాయనా ఈ శబ్దం అని పేపర్లోంచి తలెత్తి చూసిన బసవరాజు తెగ సంబరపడిపోయాడు.

“హమ్మదొంగా! నాకిన్నాళ్ళూ చెప్పలేదేం? అయితే నేనాఫీసు కెళ్ళాక డ్యాన్సు నేర్చుకుంటున్నావన్నమాట?... హబ్బో... హబ్బో... బాగానే చేస్తున్నావే!!” అన్నాడు.

భర్తమాటలు వింటూనే రత్నాబాయ్ ఒంటి కాలిమీద కయ్...మని లేచింది.

“ఏంటీ...? నేను కోపంతో చిందులు తొక్కుతుంటే మీకు డ్యాన్సాడుతున్నట్టుందా?...” అంది మండిపడ్తూ.

“కోపమా!... దేనికీ??” అయోమయంగా ప్రశ్నించాడు బసవరాజు.

“అదికూడా నేను చెప్పాలా... ముందా షర్టు తీసిపారెయ్యండి... లుంగీ విప్పిపారెయ్యండి... బనీను కూడా తీసిపారెయ్యండి...”

అది వింటూనే బసవరాజు సిగ్గుతో మెలికలు తిరిగిపోయాడు.

“ఛీ! అప్పుడేనా?.. రాత్రికి చూసుకుందాంలే...” అన్నాడు.

“మీ మొహానికి ఆ సర్దాకూడానా... నోర్ముయ్యండి! మిమ్మల్ని బట్టలిప్పమంది అందుక్కాదు.”

“మరి?...” అయోమయంగా అడిగాడు బసవరాజు.

“ఎందుకేమిటి?... కసర్తు చేయొద్దూ?... ఈవేళ నీళ్ళట్యాంకరు వచ్చేరోజు...!”

బసవరాజు నాలుక కొరుక్కున్నాడు.

“అవును కదూ?... ఆ విషయమే మర్చిపోయా...” అని బట్టలు విప్పి అవతల పారేసి డ్రాయరుతో బస్కీదండీలు తియ్యడం మొదలుపెట్టాడు.

అప్పుడే వాళ్ళబ్బాయి నాలుగేళ్ళ టింగు ఆ గదిలోకి వచ్చాడు.

“అమ్మా... నాన్నారు ఇలా బట్టలిప్పి నిల్చుంటే అచ్చు ఎలుగుబంటిలా వున్నారు కదే?.. హమ్మో!... ఒంటినిండా ఎంత బొచ్చో!!... హిహి...” అన్నాడు సంతోషంతో చప్పట్లు కొడ్తూ. “మొన్నటి వారం స్కూల్లో పిక్నిక్‌కి వెళ్ళినప్పుడు అక్కడ జూలో ఎలుగుబంట్లు అచ్చు నాన్నారిలానే వున్నాయ్... హిహి...”

“నేను ఎక్సర్‌సైజులు చేసేప్పుడు వీడ్ని గదిలోకి రానివ్వొద్దని నీకు చెప్పానా?... ఇలాగైతే నేను ఎక్సర్‌సైజు చేయనంతే!...” అంటూ అరిచాడు బసవరాజు.

“ఏంటో చిన్నపిల్లాడు అన్నమాటల్ని కూడా పట్టించుకుని గింజుకుపోతారు... ఒరేయ్! నువ్ బయటికెళ్ళి ఆడుకో” అని టింగుని బయటికి తరిమింది రత్నాబాయ్.

“ఇంక ఎక్సర్‌సైజు చెయ్యడం ఆపేయ్‌నా?” అని అడిగాడు బసవరాజు మెల్లగా మస్కా కొడ్తూ.

“ఇప్పుడే ఆపేస్తే ఎలా?... ఇంకాస్సేపు చెయ్యండి.”గుడ్లురిమి చూసింది రత్నాబాయ్.

బసవరాజు నిట్టూర్చి గుంజీళ్ళు తీయడం మొదలుపెట్టాడు. అలా మరో పదినిమిషాలు ఎక్సర్‌సైజులు చేశాడు.

“ఇహ చాల్లే బట్టలేస్కోండి... అవతారం చూళ్ళేక చస్తున్నా... మళ్ళీ నీళ్ళట్యాంకరు వచ్చి వెళ్ళిపోయినా పోతుంది...” విసుక్కుంది రత్నాబాయ్.

బసవరాజు బట్టలేస్కున్నాడు. తరువాత రత్నాబాయ్ అతనికి పాలు, ఉడకబెట్టిన కోడిగుడ్లు ఇచ్చింది.


“ఆ తోపులాటకి తట్టుకుని నీళ్ళు తేవాలంటే బలం కావాలి!” అంది.

కోడిగుడ్డు తిని పాలు తాగాడు బసవరాజు.

ఇంతలో అప్పారావని వాళ్ళింటికి బంధువులాయన వచ్చాడు. అతనికి ఆ ఊళ్ళో కోర్టు పని వుండి వచ్చాడు.

“రాండ్రాండి అన్నయ్యగారూ... సరిగ్గా సమయానికి వచ్చారు... అంటూ బసవరాజుకి అప్పారావుకి చెరికో బిందె ఇచ్చింది రత్నాబాయ్.

“ఇదెందుకు?!”ఆశ్చర్యంగా బిందె పుచ్చు



కుంటూ అడిగాడు అప్పారావు.

"ఎందుకేమిటి?.. ఇప్పుడు నీళ్ళట్యాంకరు వస్తుంది... నీళ్ళు తేడానికి, చుట్టాలొచ్చినా స్నేహితురాలొచ్చినా ఎవరి నీళ్ళు వాళ్ళు తెచ్చుకోవాల్సిందే..."

అప్పారావు బిందె నేలమీద పెట్టితన బ్రీఫ్ కేసు అందుకున్నాడు.

"మీ ఇంట్లో దిగితే మీకు చాలా ఇబ్బందిగా వుంటుది గానీ... నేను హోటల్లో దిగుతాను చెల్లమ్మా హి...హి..." అన్నాడు నవ్వు తెచ్చిపెట్టుకుంటూ అప్పారావు.

"భలేవారే అన్నయ్యగారూ... మీరు సమయానికొచ్చారు... ఈ టైమప్పుడు వెళ్ళిపోతానంటే ఎలా... ఆ!..." అని ఆయన చేతిలోంచి బ్రీఫ్‌కేసు లాక్కుని బిందెని పెట్టింది.

అప్పారావు ఆముదం తాగినట్టు మొహం పెట్టాడు.

"ఊ... ఊ... ఇక పదండి..." అని రత్నాబాయ్ ఇద్దర్నీ బయటికి తరిమింది.

బసవరాజు, అప్పారావు బిందెలు పుచ్చుకుని రోడ్డుమీద పడ్డారు. కాస్తదూరం వెళ్ళాక అక్కడ చచ్చేంత జనం వున్నారు. ఒకటే సందడిగావుంది. ఒక పక్క బొమ్మలు, బుడగలూ అమ్మే కుర్రాళ్ళున్నారు. ఇంకో పక్కన కాలక్షేపం బఠానీలూ, వేర్సెనక్కాయలూ, ఐస్‌క్రీములూ, మిరపకాయ బజ్జీలు అమ్మేవాళ్ళున్నారు.

"హర్రే!... నేను మంచి సమయానికే ఈ ఊరొచ్చాను... ఇక్కడేదో జాతర జరుగుతున్నట్టుందే... ఇక్కడ కాస్సేపాగి చూసి వెళ్దామా?" సంబరంగా అన్నాడు అప్పారావు.

"జాతరేం కాదు...! మనం ఎలాగూ ఇక్కడే ఆగాలి! వీళ్ళందరూ నీళ్ళట్యాంకరు కోసం ఎదురుచూస్తున్న జనం." సమాధానం చెప్పాడు బసవరాజు.

ఆ సమాధానం విన్న అప్పారావు మొహం పాలిపోయింది.

"పోనీ నేనిప్పుడు హోటల్లో దిగనా?..." అన్నాడు.

"నీళ్లు పట్టుకెళ్ళాక అలాగే దిగుదువుగానీ... వట్టి చేతుల్తో వెళ్తే ఆవిడ వూర్కోదు."

అప్పారావు నొసలుమీద కొట్టుకొని బిందె చెంగున పెట్టుకుని నిలబడ్డాడు.

ఇంతలో నీళ్ళట్యాంకు రానే వచ్చింది.

దాన్ని అల్లంత దూరంలో చూడగానే తోపులాట మొదలయ్యింది.

"గుభీ... గుభీ... గుభీ..."అని శబ్దాలు రాసాగాయ్!

"ఏంటా శబ్దాలు?" ఆశ్చర్యంగా అడిగాడు అప్పారావు.

"గుంపులో గుద్దుకుంటున్నారు" చెప్పాడు బసవరాజు.

అప్పారావు గుండెలు గుభేల్‌మన్నాయ్.

"క్యూలో నిల్చోండి! క్యూలో నించుంటే తప్ప నీళ్ళు ఇవ్వను" అంటూ అరిచాడు. ట్యాంకర్‌తో వచ్చినతను.

అంతే!... క్యూలో ముందు నిల్చోడంకోసం మళ్ళీ దెబ్బలాట మొదలయ్యింది.


నేను ముందొచ్చానంటే నేను ముందొచ్చాను అంటూ ఒకర్నొకరు తోసుకోసాగారు.

ఇంతలో ఒకాయన పచ్చిబూతులు మాట్లాడ్తూ అక్కడికి వచ్చాడు. అతని బూతులు విని అందరూ సిగ్గుతో చచ్చిపోయి...

"ఛీ... ఛీ... పాడు" అంటూ అతనికి దారి ఇచ్చారు. అతను బిందెతో నీళ్ళు పట్టుకుని వెళ్ళిపోయాడు.

"ఎవరాయన? అంత ఘోరమైన బూతులు





మాట్లాడుతున్నాడు?" అంటూ అడిగాడు అప్పారావు బసవరాజుని.

"ఆయన ఈ కాలనీవాడేలే. రాజకీయాల్లో తిరుగుతుంటాడు... అందుకే బూతులు మాట్లాడ్డం బాగా అలవాటైపోయింది...." చెప్పాడు బసవరాజు.

ఆ రాజకీయాలాయన వెళ్ళిపోయాక క్యూలో ముందు నిల్చోడానికి మళ్ళీ తోపులాట మొదలైంది. అప్పారావు, బసవరాజు కూడా గుంపు లోపడి జనాన్ని తోయడం మొదలుపెట్టారు.

"ఆడాళ్ళ మధ్య బిందెలు పట్టుకుని ఆడం గుల్లా వస్తారేం?.. కాస్త దూరంగా జరగండి" అంటూ ఒకావిడ వీళ్ళిద్దర్నీ తిట్టింది. అప్పారావు ఆవిడ మాటలు విని బాధపడ్డాడు.

"నాకేం బాధ లేదు... నాకిది మామూలే హిహి" అన్నాడు బసవరాజు.

తరువాత మళ్ళీ నీళ్ళు పట్టుకోడం గురించి తోపులాట మొదలైంది.

అక్కడ చొక్కాలు చిరిగిపోతున్నాయ్...

చీరలు ఊడిపోతున్నాయ్...

క్రాపులు రేగిపోతున్నాయ్...

కొప్పులు ఎగిరిపోతున్నాయ్.

ఆ టైంలో ఇద్దరు పోలీసులు వచ్చి లాఠీలు అదిలిస్తూ అందర్నీ క్యూలో నిల్చోబెట్టారు.

ఇద్దరికి రెండు బిందెలు నీళ్ళు ఇచ్చాక ట్యాంకర్‌లో నీళ్ళు అయిపోయాయ్.


"ఏంటయ్యా ఇది?... ట్యాంకర్లో తెచ్చేది రెండుమూడు బిందెల నీళ్ళేనా?" అంటూ అరిచారు జనం.


"చాల్లేవయ్యా!... మేమంత తెలివితక్కువ దద్దమ్మలం అనుకున్నావా ఏంటి?.. ట్యాంక్ నిండానే తెచ్చాం... కానీ అంత దూరం నుండి రోడ్డు పొడుగునా నీళ్ళు ధారగా కార్చుకుంటూ వచ్చాం కదా?... అందుకే మూడు బిందెల నీళ్ళే మిగిలాయ్!" అన్నారు నీళ్ళ ట్యాంకర్‌తో వచ్చిన మనుషులు.


అది విని అందరూ తెల్లబోయారు.

ఆ రాత్రికి బసవరాజుకి, అప్పారావుకి ఇంట్లో భోజనం లేదన్న సంగతి వేరేగా చెప్ప నక్కర్లేదని అనుకుంటా.

ఎండాకాలం నవ్వులు







రింగల్... రింగల్... బ్నిం

బాపు బొమ్మల కొలువు విజయవాడ, హైదరాబాద్ లాంటి నగరాల్లోనూ, సిటీలోనూ మహా అయితే చికాగో లాంటి విదేశాల్లోనూ జరిగిందేమో. (ఆత్రేయపురం లాంటి సుందర ప్రదేశంలో కోట్లు, సూట్లు, కార్లు, గీర్లు లేకుండా నడిచే సైకిళ్ళమీద తిరిగే కారు అరిగే రోడ్లు గల పచ్చని పల్లెల్లో జరగడానికి కారణం మాత్రం ఇనుమడించిన నా స్వార్థం. బాపూ ఒరిజినల్ బొమ్మలు చూడాలన్న కరుడుగట్టిన బాపూజియం. ఇది నిజం.

అందుకోసం వెలిసిందా అనిపించే స్నేహలత కల్చరల్ ఆర్గనైజేషన్... ఆధ్వర్యంలో బాపు బొమ్మలకొలువు పెట్టాలని 'ఏకగ్రీవంగా తీర్మానింపజేసుకున్నాక... ఎమ్వీయల్ గారి ద్వారా నవోదయ రామ్మోహనరావుగారికి రికమెండేషన్ పెట్టించుకున్నాం! ఆయన దగ్గర 5 భోషాణం పెట్టెలనిండా బాపు ఒరిజినల్ బొమ్మలు వుంటాయి. వాటిని లారీకి బుక్ చేయించి... ఇంటికి తెచ్చుకున్నాం. అక్కణ్ణుంచి మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో ఆ బొమ్మల కొలువు మూడురోజులు పెట్టాం.

ఎమ్వీయల్‌గారే ఆహ్వానపత్రం రాసిచ్చి... ఇనాగరేషన్‌కి తాను రాలేను. బి.వి.యస్. రామారావు అనే 'సీతారాముడు'ని పిలవమనీ... ఆయన బాపు రమణలకి ప్రియాతిప్రియమిత్రుడనీ చెప్పారు. తోడపెళ్ళికొడుకుగా డా॥ తంబు (మంచి రచయిత, నటుడు)ని పిలవమని ఆర్డ్రాపించారు. అన్నీ బాగానే జరిగాయి.

ఆహ్వానపత్రం బాపుగారికి కూడా పంపించాము. బాపుగారు ఆ సందర్భంగా నాకు ఓల్డ్ మాస్టర్ పెయింటింగ్స్ పుస్తకాలు పంపించి... ఇవి కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చని దీవించారు. ఆ సందర్భంలో బాపుగారి బొమ్మల ఒరిజినల్స్ చూసి ఇహ మనవల్ల కాదు. ఒక్క తప్పు గీతా లేక... వైట్‌టచ్ లేకుండా... ఎలా వెయ్యడం... అసంభవం... అసాధ్యం... అనితరసాధ్యం అన్నట్లు గీయటం మనవల్ల కాదని నిర్ణయానికి వచ్చేశాను.

ఆ మూణ్ణాళ్ళ ఎగ్జిబిషన్ మధ్యలో ఆ బొమ్మల్ని చూడ్డం... చూసుకోవడం... చూస్తూ వుండిపోవడం.

ప్రదర్శన సమయంలో ఎవరూ బొమ్మలు నొక్కెయ్యకుండా... కొట్టెయ్యకుండా... కాపలాగా వుండే నెపంతో బొమ్మల మధ్య గడపటం... ఆ తర్వాత ఫైనల్‌గా బొమ్మల అట్టలు లెక్కపెట్టి పెడుతున్నప్పుడు మళ్ళీ చూడ్డం మహా బెంగగా విజయవాడ ఎస్.ఆర్. ఎమ్. టి.కి బుక్ చేసి పంపడం...



ఇది బాపుగారి ఆస్తి! కాకపోతే...నవోదయా రామ్మోహనరావుగారి లాంటి శ్రేయోభిలాషి అజమాయిషీ... కాదనుకుంటే నేను గజదొంగ నయిపోదును.

చాలా ఏళ్ళు పోయాక ఇప్పుడా బొమ్మలన్నీ మా యింట్లో వుండటం పూజాఫలం...

ఏదో అదృష్టం...!!??

నేను ఎప్పుడూ చెప్పేట్టే నేను మహాలక్ష్మీ ఫెలోని. అందుకేగా ఎన్నోసార్లు... ఆశ్చర్యపోతూ... ఆనందపడిపోతూ వుంటూంటాను. నాకన్నా నేను గొప్పవాణ్ణి అయిపోతున్నందుకు ఉక్కిరిబిక్కిరీల్లో మునిగితేల్తూంటాను. అలా ముంచెత్తిన అదృష్టం ఆనందంగా చెప్తాను.

"చెప్పలేనంత...ని...' చెప్పెయ్యడానికి ట్రై చేస్తా. అలా వుండగా... ఓనాడు నా గదిలో చేతకానితనాన్ని చెదరకొట్టటడానికి కాయితాలకి బ్రష్షుల్తో రంగుల్తో పూజాపునస్కారాలు చేస్తున్నప్పుడు శిథిలజీవితానికి మధుర ప్రభాతంలా... శబరికి రాముడిలా... లక్ష్మణ సమేతంగా బాపురమణలు మా ఇంటికి వచ్చారు...

ఉదయం 10... 10-30 మధ్యలో మా ఇంటిముందు కారాగిన చప్పుడు బీ.వీ. ఎస్. రామారావుగారనే సీతారాముడు... కారు దిగి 'బి.ఎన్.మూర్తి గారున్నారాండీ" అని బైటే నిలబడిన మా అమ్మని అడుగుతున్నారు.

(మా నాన్నగారు డా॥బి.ఎస్.మూర్తి) అమ్మ కార్లో వచ్చే పెద్దాయన నాపేరు ఎందుకడుగుతార్లే అని ధైర్యంగా "డాక్టర్‌గారు ఆసుపత్రికి వెళ్ళారండీ అక్కడే వుంటారు" అని చెప్తోంది.

"డాక్టర్‌గారు కాదమ్మా మీ అబ్బాయి... మూర్తిగారు.."

అమ్మ ఫీలింగ్ తెలీదు. ఆయన బాపు బొమ్మలకొలువుకి ప్రారంభకులుగా వచ్చిన బీవీఎస్ రామారావుగారని ఆ హడావుడిలో గుర్తుపట్టలేదు. "వాడున్నాడండీ...! రండి" అంటూ వారి పిల్చి నన్నూ పిల్చింది.

నేనప్పటికి నిలబడ్డం నడవడం అలవాటు చేసుకోలేదు. వచ్చి హాల్లోంచి గడపమీదకి ఎగిరి వీధులోకి వచ్చే క్షణంలో రామారావు గారితో బాటు ఇద్దరు పెద్దమనుషులు మా అరుగుమీద బల్లమీద కూచున్నారు. బీవీయస్ గారు నమస్తే అన్నారు.

నేను నమస్తే అన్నాను...

అంతలో నా చూపు పక్కకి తిరిగింది.

అంతే!...

(వచ్చే సంచిక వరకు ఆగాల్సిందే!)



ఎ.జయలక్ష్మీరాజు

పెళ్ళిఫోటో

సీరియల్

ఆడపిల్లల ముందు పరువు పోయినంత పనయింది సుబ్బారావుకు.

తండ్రిని గొంతు నులమదామన్నంత కోపం వచ్చింది. తమాయించుకుని "అది కాదు నాన్నా! అక్కడున్నది నేనే. అది తెలుసు. నన్నెత్తుకుని ముద్దాడుతున్నది ఎవరా అని" పళ్ళబిగువున కోపాన్ని అణచుకుంటూ అడిగాడు.

"అక్కడ మేమేరా వెధవా! అంటే నేనూ మీ అమ్మానూ. అస్తమానం ముక్కు కారుతూ,చొంగ కారుస్తూ వుండేవాడివి. లీకేజివెధవ్వి! నిన్ను నేనూ మీ అమ్మా కాకుండా వేరే ఎవరో ఎత్తుకుని ముద్దాడటమే. అంత సాహసమెవరు చేస్తారు" అంటూ పగలబడి నవ్వారు.

మళ్ళీ లోపలికెళ్ళి కళ్లద్దాలు తెచ్చి విశ్వామిత్ర కళ్ళకు పెట్టి "ఇప్పుడు చూడండి!" అన్నాడు కోపంగా సుబ్బారావు.

ఈలోగా మేనకగారు కూడా వచ్చారు.

"ఏంటర్రా భోజనానికి లేవరా! ఫోటోలు చూడటం ఇంకా అవలేదా!" అంటూ. సుబ్బారావు తల్లిని రెక్కపుచ్చుకుని ఆల్బం దగ్గర నిలబెట్టి తననెత్తుకున్న ఆ యువజంటను చూపిస్తూ "వీళ్లెవరు?" అంటూ సైగ చేశాడు.

"హేవండీ! ఎవరండీ వీళ్ళిద్దరూ మన సుబ్బిగాడిని ముద్దాడుతున్నారు?" అడిగింది మేనక విశ్వామిత్రను.

కళ్ళజోడు సవరించుకుని విశ్వామిత్ర ఆ ఫోటోవైపు నిదానంగా పరీక్షగా చూశారు.

"ఎవరో ఏమిటో నాకు గుర్తురావటంలేదు" అన్నాడు పెదవి విరుస్తూ సైగలతో.

మొత్తం కుటుంబసభ్యులు, అక్కలు బావలు బావగార్ల కుటుంబ సభ్యులు వారి పేర్లు, రూపురేఖలు కంఠతా పట్టిచెబుతున్నారు విశ్వామిత్ర, మేనకలు.

సుబ్బారావు నెత్తుకుని ఫోటో తీయించుకున్న ఆ యువజంట మాత్రం ఎవరో అంతుపట్టలేదు. ఇద్దరికీ గుర్తురావటంలేదు. వాళ్ళిద్దరు ఎవరోతెలుసుకోవాలని నా కోరిక" అంది శ్రీవల్లి.

"ఎవరో లెద్దూ!... అదంత ముఖ్యమా! వదిలెయ్యి....." అన్నాడు చిరాగ్గా సుబ్బారావు శ్రీవల్లితో.

"అబ్బే! ఊరికే! మన పెళ్ళయ్యాక ఈ ఆల్బంలో వున్న బంధుమిత్రులంతా పెళ్లికి రాలేకపోయినవారు మనింటికి వస్తూంటారు కదా! అప్పుడు మీరు నాకు ఫలానా ఫలానా అంటూ పరిచయం చెయ్యటం అన్నీ అలా కొత్తగా లేకుండా... ముందే అందరి గురించి తెలుసుకుని వుంటే... మీకూ శ్రమ తప్పుతుంది... నాకూ బావుంటుంది... అంతే..." అంది శ్రీవల్లి నవ్వుతూ.


"హేవండీ!" అంటూ గట్టిగా అరిచింది మేనక.

"ఏమిటి ఏమయింది అత్తయ్యా!" కంగారుగా అడిగింది శ్రీవల్లి.

"ఆవిడకేమీ అవదు. తనకు చెముడు కదా మనక్కూడా వినబడదేమోనన్నట్లు అలా గట్టిగా అరిచే మాట్లాడుతుంది" అన్నారు విశ్వామిత్ర గారు.

అవును అన్నట్టు తలవూపాడు సుబ్బారావు శ్రీవల్లివైపు చూస్తూ.

ఈ తతంగం ఇంతటితో ముగిసి తామిద్దరినీ ఒంటరిగా వదిలిపెడతారేమోనని ఆత్రుతగా చూస్తున్న కొద్దీ జిరుగు సంభాషణ కొనసాగిస్తూ సుబ్బారావు వళ్ళు ఇంకా మండేట్టు చేస్తున్నారు.



జరిగిన కథ: పావని తల్లి పావనిని చాలా కట్టుదిట్టంలో ఉంచుతుంటుంది. ఆమె అన్నయ్యకు మాత్రం చాలా స్వేచ్ఛనిచ్చి అతను ప్రేమించిన అమ్మాయిని కూడా ఇంటికి రానిచ్చి, సకల మర్యాదలు చేస్తుంటుంది తల్లి. తల్లి ఇద్దరికి చూపుతున్న తేడాని భరించలేకుండా వుంటుంది పావని. పావని తండ్రి సుబ్బారావు ఒక నవల రాసి కూతురికి ఇస్తాడు. ఆ నవల కథాంశం తన ప్రేమకథేనని చెప్తాడు. అది పావని చదవడం మొదలెడుతుంది. -ఇక చదవండి


"హేవండీ! నా పెళ్ళి కాకముందు ఓ కాలేజీ అమ్మాయిని ప్రేమించానన్నారు గుర్తుందా. ఆ విషయం శోభనం రోజే నాకు రాసి మరీ చూపించారు. కొంపదీసి ఆ అమ్మాయి కాదు కదా ఈ ఫోటోలో!" గట్టిగా అరిచింది. సమాధానం రాయమన్నట్టు రఫ్‌నోట్సు పెన్ను విశ్వామిత్ర చేతిలో పెట్టింది.

శ్రీవల్లి, సుబ్బారావు, శ్రీవల్లి స్నేహితురాలు గతుక్కుమన్నట్టు చూశారు.

విశ్వామిత్రగారు తడబడ్డారు.

"ఎప్పటివో విషయాలన్నీ ఇప్పుడు గొంతు చించుకు అరవాలా?" అంటూ గట్టిగా అరచి, రఫ్‌నోట్సులో "ఆవిడ కాదు. ఆవిడకెప్పుడో పెళ్ళైపోయి ఫారిన్ వెళ్ళిపోయింది" అంటూ రాశాడు. పైకి గట్టిగా చెబుతూనే.

"నాకు మాత్రం అనుమానంగా వుంది" మళ్ళీ గట్టిగా అంది మేనక.



"ఎందుకని?" అంటూ సైగ చేశారు విశ్వామిత్ర రాసే ఓపిక లేక. కొత్తమ్మాయి ముందు జీవితరహస్యాలు వెల్లడి చేస్తున్నందుకు పిచ్చి కోపంగా వుందాయనకు.

"అసలు మన సుబ్బిగాడు నాకు పుట్టలేదేమోననిపిస్తోంది. సుబ్బిగాడు పుట్టినప్పుడు నాకు జబ్బు చేసి వారం రోజులు స్పృహలో లేనని చెప్పారు. పిల్లవాడు కూడా చచ్చి బ్రతికాదన్నారు. నాకిప్పుడు అనుమానం వస్తోంది. నాకు పుట్టిన బిడ్డ చనిపోతే మీ ప్రేమికురాలికి పుట్టిన సుబ్బిగాడిని నా పక్కన పడుకోబెట్టి వుంటారు. ఆవిడ ఫారిన్‌కు వెళ్ళేముందు సుబ్బిగాడితో ఫోటోతీయించుకుని వుంటుంది... అవునా! ఒరే సుబ్బిగా! నువ్వు నా కొడుకువు కాదురా.... నేన్నీకు పెంపుడు తల్లిని" అంది ఏడుస్తూ మేనక.

సుబ్బారావుకు కళ్ళు బైర్లు కమ్మినట్లయింది. శ్రీవల్లి సంగతి సరే సరి! తెల్లమొహం వేసుకుని అందర్నీ చూస్తోంది.

"ఏమిటి నాన్నా!... ఇదంతా నిజమేనా?" అన్నాడు సుబ్బారావు కన్నీళ్ళు తుడుచుకుంటూ!

"నోరుముయ్యరా వెధవా! కాస్త మెదడుపెట్టి ఆలోచించండి. నా ప్రేమికురాలు ఆమె కొడుకును మీ అమ్మకిస్తే ఆమె భర్త చవటసన్నాసిలా ఊరుకుంటాడా? కారణలడగడా? అసలా ఫోటోలో వున్న జంటెవరో తెలీదంటుంటే ఈ అభాండాలన్నీనా! అసలు నా మొహానికే లవ్వరూ లేదురా సుబ్బిగా.... శోభనం రోజు మీ అమ్మని ఓ ఆటపట్టిద్దామని చెప్పాను. రాసి చూపించమని సైగ చేసింది. అప్పటికింకా మీ అమ్మకు చెముడన్న సంగతి తెలియక ఈ సైగలు, రసికత చిహ్నాలనుకుని రాసి చూపించి ఉడికించానంతే" విశ్వామిత్రగారు కోపంగా అన్నారు.

"మరి అమ్మ...?"

"మీ అమ్మకీ మధ్య సీరియళ్ళ పిచ్చి ఎక్కువైంది. చెముడు కదా ఏం వింటుందనుకుంటే పొరపాటే. పెదాల కదలికలు చూసి స్టోరీనర్థం చేసుకుంటుంది. నిన్న పసుపుకొమ్ము సీరియల్ చూసినట్టుంది. అందులో పాత్రల్లో లీనమయి

పోయి, తన జీవితానికన్న యించుని ఈ మధ్య నన్ను ఇలాగే సతాయిస్తోంది. ఆ మధ్య చౌదరిగారి కూతుళ్లు సీరియల్ చూసి నీకు మొత్తం కూతుర్లెంతమంది అని మాటి మాటికీ కౌంట్ చేయిస్తోంది. చస్తున్నాను ఈ మనిషితో" అంటూ ఇంకా ఉదాహరణలు చెబుతుండగానే నేను వెళ్ళొస్తానంటూ సెలవు తీసుకుంది శ్రీవల్లి.

✦✦✦

"ఏమిటండోయ్! ఇలా వచ్చారు. బావున్నారా?" అడిగింది కళావతి హనుమంతును.

"బాగానే వున్నాను. ప్రేమించటానికి మీరేవో చిట్కాలు చెబుతానన్నారు కదా చెబుతారేమోనని" అన్నాడు నసుగుతూ హనుమంతు.


"ఓస్! అదా! దానికేం భాగ్యం ఇలా కూర్చోండి" అంది.

"ఇంట్లో ఎవరూ లేరాండి?"

"అమ్మ వుంది వంట చేస్తోంది."

"ఆవిడేమీ అనరా! అసలే పెళ్ళిచూపులని మీ ఇంటికొచ్చి మీరు నచ్చలేదని చెప్పివెళ్ళిన వాడిని కదా! నామీద పెద్దవాళ్ళకు మంచి అభిప్రాయం ఉండదు కదా! అందుకని..." నసిగాడు హనుమంతు.

"అటువంటిదేమీ లేదు. మా అమ్మ చదువుకుంది లెక్చరర్‌గా చేస్తోంది. ముందసలు మా అమ్మకు మీరు నచ్చలేదుట. వద్దని చెబుదామనుకుందిట. ఈలోగా మీరే చెప్పి పుణ్యం



గట్టుకున్నారని హ్యాపీగా ఫీలయింది" అంది కళావతి నవ్వేస్తూ.

"నేను నచ్చలేదా? ఎందుకని?" పురుషాహంకారం బుసలు కొట్టింది.

"నిజం చెప్పమంటారా?... అబద్ధం చెప్పమంటారా?"

"అబద్ధాలు అందరూ చెబుతారు. నిజమే చెప్పండి."

"నిజం చెబితే బాధపడతారేమో?" నసిగింది కళావతి.

"అలాగని అబద్ధం చెప్పమని అడుగుతాననుకున్నారా? బాధపడినా ఫర్వాలేదు నిజమే చెప్పండి" అన్నాడు హనుమంతు.

"ఆ అబ్బాయికి వాళ్ళమ్మ హనుమంతు అని ఏ ముహూర్తాన పేరుపెట్టారో కానీ అచ్చు కోతి చేష్టలే. ఉద్యోగం చేస్తున్నాడన్న మాటేగానీ ఓ గంభీరం పాడూ లేదు. మన పనిమనిషి వేపు కూడా చొంగకార్చుకుంటూ చూస్తున్నాడు.... పోనీ అందంగా వున్నాడా అంటే అదీలేదు. ఆ మీసాలేమిటి మూతిమీద ఒకే ఒక్కఈగ కూర్చున్నట్టు. పోలీసులాగా క్రాఫింగు, బట్టలు సరిగా వేసుకోవాలని కూడా తెలీదు. ఆ కలర్లేమిటి సర్కస్‌లో బఫూన్‌లా... ఆ మొహం..."

"ఆపండి! ఆపండి! మరీ అంత కక్షసాధింపు చర్యగా పొల్లుపోకుండా వర్ణించక్కర్లేదులెండి" అన్నాడు హనుమంతు ఉడుక్కుంటూ.


"మీరే కదా నిజమే చెప్పమన్నారు" అంది కళావతి అమాయకంగా మొహం పెట్టి.

నా ఖర్మ కాలి అడిగాననుకుంటూ "మనం ఇంట్లో కాకుండా బయట ఎక్కడైనా కలుసుకుని మాట్లాడుకుంటే బావుంటుందేమో!" అన్నాడు.

"అదేం?"


"ఇంట్లో అయితే ఇబ్బందిగా... ముఖ్యంగా పెళ్ళిచూపుల ఘట్టమే గుర్తొస్తోంది. బయట కలుసుకోవటానికి మీకేమైనా ఇబ్బందా?"

"ఆడపిల్లను కదా! ఇబ్బందేననుకోండి. అయినా మీకంత లేదనుకోండి. మీతో మాట్లాడుతుంటే మగాళ్ళతో మాట్లాడుతున్నట్ట



నిపించదు. నా స్నేహితురాలితో మాట్లాడు తున్నట్టుంది" అంది కళావతి హనుమంతు ముడుచుకుపోయిన మొహం చూసి నవ్వేస్తూ.

జరిగిపోయిన పెళ్ళిచూపుల రోజులు గుర్తుకు తెచ్చుకుంటూ ఇంటిదారి పట్టాడు హనుమంతు.



♦ ♦ ♦

హనుమంతు నాన్నగారు మన్మథరావు యల్.ఐ.సి.లో పనిచేస్తున్నారు.

తల్లిపేరు రతి. పెళ్ళయి ఎన్నేళ్ళయిని పిల్లల్లేక అన్నిగుళ్ళూ గోపురాలూ తిరిగారుట.

చివర్లో విసిగెత్తి ప్రదక్షిణలు మానేసి ఊరుకున్నారుట. అప్పుడు ఎవరో ఆంజనేయస్వామి గుడికి ప్రదక్షిణలు చేయండి. అబ్బాయిపుడితే హనుమంతు అని పేరు పెట్టుకుంటామని ముడుపు కట్టి మొక్కుకోమన్నారుట.

వారు చెప్పినట్టు చేశాక హనుమంతు పుట్టాడుట. మొక్కు ప్రకారం హనుమంతు అని పేరు పెట్టుకున్నారట.

ఊహ తెలిసినప్పటి నుంచి హనుమంతుకు ఆ పేరు పెట్టిన తల్లిదండ్రులమీద విపరీతమైన కోపం. పేరు మార్చేయమంటూ గోల.

అపరాధమంటూ తల్లిదండ్రులు ఆంజనేయ స్వామి ఇంకా ఎన్నిపేర్లున్నాయి. పవన్‌కుమార్, మారుతి, చిరంజీవి ఇలా ఎన్నో మంచి పేర్లుండగా మరీ మూలవిరాట్టు నామమే స్థిరం చేశారంటూ పోట్లాట.

పేరుండటం వల్లే చదువు బాగా అబ్బింది. ఉద్యోగం వచ్చింది. మంచి భార్యకూడా దొరుకుతుందంటూ కళావతి ఇంటికి పెళ్ళిచూపులకని లాక్కెళ్ళారు.

కళావతి కూడా అమ్మానాన్నలకు ఒక్కత్తె కూతురు. కళావతి తల్లి కమలమ్మ లెక్చరర్. తండ్రి బిజినెస్‌మేన్.

అమ్మాయి బి.ఇడి. చేసింది. త్వరలో ఉద్యోగం వస్తుంది. అమ్మాయి అందంగా వుంది. అన్నీ బాగానే వున్నాయి.

కానీ హనుమంతు 10వ తరగతి చదువుతున్నప్పటినించి ఓ కోరిక వుంది.

అదేమిటంటే ప్రేమించినమ్మాయినే పెళ్ళి చేసుకోవాలని. ఇపుడిలా పెళ్ళి వయసు వచ్చేసరికి తల్లిదండ్రులు పెళ్ళిచూపులంటూ లాక్కొచ్చే సరికి హనుమంతుకు దిక్కుతోచలేదు. పెద్దవాళ్ళతో "నేను ఫలానా అమ్మాయిని ప్రేమించాను ఆ అమ్మాయితోనే నా పెళ్ళి అని ఖరాఖండిగా చెబుదామనుకుంటే ఇంతవరకు ఏ అమ్మాయిని ప్రేమించలేదు. ప్రేమించినమ్మాయినే పెళ్ళాడతాను అని తల్లిదండ్రులతో చెప్పాలనుకుంటే సిగ్గు మొహమాటం అడ్డొచ్చాయి.

హనుమంతు ఓ ప్లాను వేసుకున్నాడు.

కిమ్మనకుండా పెళ్ళిచూపులకెళ్ళాడు.

కళావతి తల్లిదండ్రులు కమలమ్మ, మూర్తిగారు హనుమంతును, మన్మథరావు, రతీలను సాదరంగా ఆహ్వానించారు.

టీపాయ్ మీద స్వీట్లు, పళ్ళు ప్లేట్లలో పెట్టి తినమన్నారు. కాఫీలు, బోర్నవిటాలు గ్లాసులతో ఇచ్చి తాగమన్నారు.

మూర్తిగారు చాలా కన్‌ఫ్యూజన్ మనిషి.

"చూడండి హనుమంతుగారూ! మీ అబ్బాయి వయసెంతన్నారు?" అన్నాడు మన్మథరావు వైపు చూస్తూ హనుమంతు ఇబ్బందిగా కదిలాడు.

"నా పేరు హనుమంతు కాదండి మన్మథరావు. మావాడి పేరు హనుమంతు" అన్నాడు నవ్వుతూ. **(సశేషం)**



తలిశెట్టి రామారావు అవార్డ్-2013 కార్టూన్ పోటీ ఫలితాలు



తొలి తెలుగు కార్టూనిస్ట్ శ్రీ తలిశెట్టి రామారావు జయంతి మే, 20న 'తెలుగు కార్టూనిస్ట్ల దినోత్సవం' సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ క్రోక్విల్ అకాడమీ, ముఖీమీడియాలతో కలసి హాస్యానందం ఈ కార్టూన్ పోటీలను నిర్వహించింది.

ఈ పోటీలను విజయవంతం చేసిన మన కార్టూనిస్ట్లందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటోంది హాస్యానందం.

ఈ పోటీలో పాల్గొన్న కార్టూనిస్ట్లందరూ తమ భావాలకు పదును పెట్టి రూపొందించిన కార్టూన్లు ఎంతో పరిణతి చెంది అద్భుతమైన ఐడియాలతో అలరారాయి.

పోటీలో పాల్గొన్న కార్టూనిస్ట్ందరికీ అభినందనలు; విజేతలకు ప్రేత్యక అభినందనలు. ఈ పోటీ నిర్వహణకు మాకు చేదోడు వాదోడుగా ఉన్న మా 'ఫుల్‌పిల్లర్' శ్రీబ్నింగారికి కృతజ్ఞతలు.


న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన మన ప్రముఖ చిత్రకారులు, సీనియర్ కార్టూనిస్ట్ శ్రీ చంద్రగారికి; హాస్యప్రియ సంపాదకులు, కార్టూనిస్ట్ శ్రీ శంకు గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ పండుగను నిర్వహించడానికి సహకరించిన 'సమైక్యభారతి' శ్రీ సత్యనారాయణగారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు. **-ఎడిటర్**

హాస్యానందం - ఆంధ్ర ప్రదేశ్ క్రోక్విల్ ఎకాడెమీల సంయుక్త నిర్వహణలో జరుగుతున్న కీ.శే. తలిశెట్టి రామారావుగారి సంస్మరణ కార్టూన్ పోటీకి ఈ ద్వితీయ సంవత్సరం చాలా మంచి మార్పు కొట్టొచ్చినట్టు కనబడింది.

అటు రాశిలోనే కాక, వాసిలోకూడా పెద్ద సంఖ్యలో చాలామంది విలక్షణమైన ప్రయోగాలు చేసి పంపించడం, ఈ పోటీ ప్రాముఖ్యతనూ, విలువను కూడా బాగా పెంచినట్టయింది.

ప్రముఖ చిత్రకారులు, నాకు ఆప్తమిత్రులు ఐన శ్రీ చంద్రగారి సహకారంతో నేను జరిపిన పరిశీలనలో కార్టూన్ల చిత్రీకరణ పరంగాను, ఎంచుకున్న అంశాల పరంగాను మన కార్టూనిస్టుల్లో మంచి పరిణితి కనబడింది. పోటీ అనగానే పంపించే మూస ధోరణి కార్టూన్లకు భిన్నంగా కొన్ని ఉత్తమ రచనలు వెలుగు చూశాయి. ఐతే, కొన్ని కార్టూన్లు చూసినపుడు, తత్సంబంధ కార్టూనిస్టులు మరికొన్ని క్షణాలను వెచ్చించి, ఇంకొంచెం ముందు కెళ్ళీ ఆలోచించగలిగితే మెరుగైన ఫలితాన్ని రాబట్టి వుండేవారేమో అనిపించేలా వున్నాయి. ఉదాహరణకి, ఓ కార్టూనిస్టు వివిధ






వృత్తుల వారిని సింబాలిక్‌గా చూపిస్తూ, రాజకీయ నాయకులను తెల్లని డబ్బు మూటతో పోల్చడం బావుంది. కానీ, అదే డబ్బు మూటని, నల్లని డబ్బు మూటగా, చూపించి వుంటే, ఇంకొంచెం కిక్కు వుండేది. అలాగే, మరొక కార్టూనిస్టు స్థూలకాయాన్ని నయం చేసే ఒబిసిటి క్లినిక్‌ని చూపిస్తూ, దాని ముఖ ద్వారం సన్నగా, రెండడుగులు వెడల్పే వుండడం చూసి విస్తుబోతున్న ఓ లావుపాటి మనిషిని చూపారు. కానీ, అదే అంశాన్ని, ఎంట్రన్స్ బాగా వెడల్పుగానూ, ఎగ్జిట్ బాగా సన్నగాను వేసి, లోపలికి వెళ్ళిన పేషంటు అది చూసి విస్తుబోతున్నట్టుగా ఆ క్లినిక్‌ని వేసివుంటే బావుండేది. నిజానికి, ఎంట్రన్సే సన్నగా వేయడం వల్ల ఆ క్లినిక్ పర్పసే ఫెయిలైనట్టుంది కదా! - ఇలా మరికొన్ని కూడా వున్నాయి. మొత్తానికి, అధిక సంఖ్యలో చాలా మెరుగైన ప్రయత్నం జరిగింది. ఈ సందర్భంగా ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నా అభినందనలు, విజేతలకు నా ప్రత్యేక అభినందనలు. ఈ పోటీ ప్రక్రియ మొత్తానికి సహకరించిన కార్టూనిస్టు శ్రీ బ్నింగారికి తెలుగు కార్టూనిస్టులందరి తరపున కృతజ్ఞతలు.

-శంకు

విశిష్ట బహుమతులు













సామూహిక నిరాహార దీక్షాశిబిరం
ఫలానా సంఘం
శాఖాహారుల వర్గం
మాంసాహారుల వర్గం



ఎవడయ్యా.. శవానికి



ఈ రాజకీయ నాయకులకంటే.. మనమే నయం పొద్దుపోతేగానీ...తిరగం! కానీ వీళ్లు ఏ క్షణంలో ఏ పార్టీ వైపు తిరుగుతారో వాళ్లకే తెలియదు...!!!


ఐతే.. వూళ్ళో
సిల్లరకి ..బాగా
కొరతగా వుందంటా..









కథ

స్వేద గ్రంధులు పొంగిన వేళ...

ఎన్. వెంకటస్వామినాయుడు

"అది మే నెల... ఎండలు బాహా ముదిరి పోయాయి... ఉదయం తొమ్మిది గంటలు దాటితే చాలు రోడ్డు మీద ఓ ఫాంటు గానీ ఓ చుడీదారు గానీ కనపడటం లేదు..." అంటూ ఈ మధ్య సినిమాల్లో హీరోల బ్యాక్‌గ్రౌండ్ కామెంట్రీలా చెప్పసాగాడు టీవీ సీరియల్ డైరెక్టర్ సత్తిబాబు.

"ఇదీ మే..మే...మే... మే నెలలే...నీ... నీ...నీ... సొ... సోది కామెంట్రీ ఆపి ఎ..ఎ.. ఎ..ఎ..ఎపిసోడ్ చెప్పు..... అ... అ... అ... అసలుకే వె..వ్వె..వ్వె..వ్వెంటిలేషన్ లేని ఈ గదిలో క...క...క...కరెంట్ కూడా పోయి ఉ...ఉ... ఉక్కబెట్టి చస్తుంటేనూ"అన్నాడు టీవీ సీరియల్ నిర్మాత నత్తిబాబు ఎక్కుతూ.

"సి..సి..సి...సినిమాల్లో సారీ... ఈ మధ్య సినిమాల్లో చెప్తున్నారు కదా...వెరైటీగా ఉం టుందని ఈ ఎపిసోడ్ కూడా అలా ప్లాన్ చేసా(్రా.. విను-అది బర్మా కాలనీలో పేరు మోసిన రైటర్ సోదిశ్రీ గారిల్లు....సమయం ఉదయం పది గంటలు కావస్తోంది... అప్పుడే రీడింగ్‌రూం లోంచి హాలులోకి అడుగు పెట్టాడు సోదిశ్రీ.

ఇల్లంతా సెంట్రలైజ్డ్ ఏసీ అయినా హాలులో వాతావరణం చూస్తే ఎందుకో వేడెక్కినట్ట నిపించి.. ఏమిటా సంగతీ అని చూసేసరికల్లా వాళ్లక్క గోలశ్రీ ఏడుస్తూ కనిపించింది. ఇప్పు డక్కడ ఏం జరగబోతోందో చూద్దామా?!


✦✦✦

'ఇదెప్పుడొచ్చింది... ఎందుకలా ఊరికే గగ్గో లు పెడుతోంది? ఏమిటీ కథ...' అనుకుంటూ 'ఏమైందే' అని భార్య అమ్మాజికి సైగ చేసాడు.

'ఏమో నాకేం తెలుసు.. మీరే అడగండి' అన్నట్టు చేతులూపింది అమ్మాజి.

"అక్కా! ఏమైందే...?" అడిగాడు సోదిశ్రీ.

"వ్వా....బేర్.....వ్వా.." అంటూ సౌండ్ పెంచింది గోలశ్రీ.



"ఆపెహే! యెదవ గోల! ఏమైందే అని అడు గుతుంటే...కొంపతీసి బావగానీ కొట్టాడా? అయినా... నీ మీద నోరే చేసుకోలేనోడు... ఇక చెయ్యేం చేసుకుంటాడు ఆ ఏడుపాపి అసలు ఏం జరిగిందో చెప్పు.."

"ఏం చెప్పమంటావురా తమ్ముడూ... ఈ మధ్య ఆయనకో వింతకోరిక మొదలైంది."

"వింత కోరికా...! ఏమిటది?"

"నువ్వు పెద్ద పేరుమోసిన రైటర్‌వి కదా? టీవీల్లో నీ సోది సీరియల్లూ కట్రా చూసి... పత్రికల్లో నీ ఏడుపుగొట్టు కథలూ అవీ చదివీ అలాగే తన పేరూ కూడా..."

"ఓస్ అంతే కదా! పొన్నారి పెళ్ళి కూతు రంటూ ఓ సీరియల్ వ్రాసి పాడేసి బావ వ్రాసినట్టు టీవీ వాళ్లకు పంపించేస్తే సరి..."

"టీవీకి కాదు... హాస్యానందం అనే మంత్లీకి మాత్రమేనంట.."

"హాస్యానందానికా... సరే! నేనో మంచి కథ వ్రాసి పంపించేస్తాలేవే... ఏదీ బావకి ఒకసారి ఫోన్ చేయ్.."

"చేస్తాలే... ఇంకో ట్విస్టు ఉంది. ఆ పత్రిక ఎడిటర్ రాము గారు ఏదో కాప్షన్ ఇచ్చాడు. 'ఎండలు బాబోయ్ ఎండలూ' అంటూ... దాని మీద కథ వ్రాసి పంపాలి"

"ఆ సంగతి నాకొదిలేయ్ అక్కా... నేను చూసుకుంటాను కదా! మై హూ నా... ముందు బావకి ఫోన్ చేయ్"

"గోలశ్రీ వాళ్లాయనకి ఫోన్ చేసి –


"ఏమండీ! నేను అంటూ ముక్కు చీదింది...

"ఏమిటీ... ఓయ్... ఎలాగా... నేను కథ పట్టుకుని ఇంటికి రావాలా... లేక పోతే రానీ యవా... వ్వా..బేర్... వ్వా... తమ్ముడూ.... చూడరా..."

"నువ్వుండవే...మాట..మాటకీ వ్వా..బేర్... వ్వా... అంటూ...ఆ ఫోన్ ఇలా ఇవ్వు నేను మాట్లాడతా..." అని ఫోన్ తీసుకుని-

"బావా! నేను నీకో మంచి కథ వ్రాసి ఇస్తాను ఓకేనా? హాస్య కథా? అలాగే! వారం రోజుల్లోగా పంపించేయాలా? వారం ఎందుకు బావా.....రేపీపాటికి కథమా అక్క చేతిలో... మా అక్క నీ ఇంటి ముంగిట్లో... కాసుకో" అని ఫోన్ పెట్టేసాడు.

"అమ్మాజీ! అక్కకి టిఫిన్ పెట్టు... అక్కా! వెళ్ళు ... వెళ్ళి టిఫిన్ చేయ్...నేను నా రూం లోకి పోయి క్షణాల్లో ఓ కథ వ్రాసి పట్టుకుని వస్తాను" అంటూ లోనికి వెళ్లి ఎప్పటిలాగే 'ఓమ్ అని వ్రాసి హాస్య కథ...సబ్జెక్ట్- ఎండలు బాబోయ్ ఎండలు... అని వ్రాసి, ఎలా... ఎక్కడ్నుంచి మొదలు పెడితే బాగుంటుంది... తన...న...నా.......నా... నా... అంటూ రాగం తీస్తూ, అయినా అసలు ఈ ఎండలు ఎలా ఉంటాయో ఎప్పుడో చిన్నప్పుడు సరదాగా ఇసకలో జోళ్లు లేకుండా నడిచి కాళ్ళు కాల్చుకున్న గుర్తు. దానిలో నవ్వుకోడానికేముంది? కాళ్లు మంటలు పుట్టాయి తప్పితే... అయినా ఈ రాముగారు ఇలాంటి కాప్షన్ ఇచ్చాడేంటి చెప్మా!'



'గతంలో ఓసారి మా గురువు ఉట్టిశ్రీ గారితో మాటల్లో.... 'ప్లాట్‌ఫారం మీది బతుకులు', 'ఆకలి మంటలు', 'ఎంగిలిస్తరాకులు' వీటన్నిటి మీద బలంగా నాలుగైదు కవితలు వ్రాయాలంటే ఎలా సార్ అని అడిగితే....

'దేన్నైనా నువ్వు అనుభవించాలిరా సోదిగే... అప్పుడే కథైనా, కవితైనా పండుతుంది... అనేవాడు'

'మా గురువు ఉట్టిశ్రీ చెప్పినట్టు ఇప్పుడు నేనీ కథకోసం రోడ్డెక్కాలో ఏమో... సరే చూద్దాం! ఏసీ ఇంట్లోంచి అడుగుతీసి ఏసీ కార్లోకి .. ఏసీ కార్లోంచి ఏసీ ఆఫీస్‌లోకి... అలా ఎక్కడెక్కడ తిరిగినా దాదాపు పాతిక సంవత్సరాలనుండి జీవితం ఏసీలోనే గడిచిపోయింది.

ఆలోచనలతో బుర్రలోంచి వేడివేడిగా పొగలు వచ్చేస్తున్నాయి తప్పితే కథ ఒక్క ఇంచి కూడా ముందుకు పోలేదు. సగం సగం వ్రాసి చింపేసిన కాగితాల్తో చెత్తబుట్ట నిండిపోయింది తప్పితే ఒక్క నవ్వు కూడా పండలేదు.

'సరే ఏంచేస్తాను.. గురువుగారు చెప్పింది ఫాలో అవ్వడం తప్పితే......' అనుకుంటూ మండుటెండలో బయటకు బయలుదేరాడు.

ఇంతలో అమ్మాజీ "ఏమండీ! మీరు కారు లేకుండా అందులోనూ ఏసీ కారు లేకుండా కాలు కూడా కదపరు... ఈ రోజేమిటో ఇలా కాలి నడకన... అసలే ఓ ప్రక్కన ఎండలు మండి పోతుంటేనూ.." అంది.

"ఏం చేస్తాను! నాఖర్మ ఇలా కాలింది.. ఆ రాము నా ప్రాణాల మీదికి తెచ్చాడు.. ఇంట్లో కూర్చుంటే థాట్ రావడం లేదు....అదే ఏ లవ్వో... సెంటిమెంటో... ఫాక్షనో గురించిన కథయితే చల్లగా ఏసీలో కూర్చునో... పడుకునో... బరబరా నాలుగైదు పేజీలు బరికేసినవాడిని... ఇదేమో ఎండల గురించి.... పైగా హాస్య కథ అంటోంది. కథ వ్రాసి ఇస్తేనే గానీ ఈ గోల తల్లి ఇంటికి వెళ్ళేలా లేదు..... ఒక వేళ వెళ్ళినా మా బావగాడు రానిచ్చేలా లేదు. సూర్యుడెలా ఉన్నాడో ఏమో... చూసి సంవత్సరాలైంది... అలాగే ఉన్నాడో ఏమైనా మార్పు వచ్చిందో... అయినా మా బావగాడి కథ నాచావుకొచ్చినట్టుంది." అంటూ సూటు- బూటు వేసుకుని టిప్పు-టాపుగా తయారై ఎండనుండి తప్పించుకోవడానికన్నట్టు ఓ గొడుగు తీసుకుని బయలుదేరాడు.

అంతా కొత్తగా ఉంది.

ఏన్నో యేళ్లైంది కదా రోడ్డు మీద నడిచి... గొడుగైతే ఉందిగానీ వేడి గాలులు ఉక్కిరిబిక్కిరి చేసేస్తున్నాయి.

సన్నగా మంట మొదలై... ఒళ్లంతా చిరచిరలాడసాగింది... టైటుగా ఉన్న కోటు కాస్త లూజు చేసుకుని... 'ఉఫ్......ఉఫ్' అంటూ గుండెల మీద ఊదుకున్నాడు.

తలలో చురుక్కు... చురుక్కుమంటూ మంట! పాతిక సంవత్సరాల నుండి వంట్లో పేరుకుని పోయిన చెమట నిల్వలు స్వేదగ్రంధుల్లోంచి ఉబికి... ఉబికి ఉత్సాహంగా ఉరకలు వేయడం మొదలు పెట్టాయి.

దెబ్బతో షర్టు, ఫాంటు పూర్తిగా తడిచిపోయాయి.

అనుకున్నంతా అయ్యింది. అనుకుంటూ మూలుక్కుంటుంటే ఎవరో అటుగా వెళ్తూ-

"ఒరే సీరియల్ రైటర్ సోదిశ్రీగాడురా.." అన్నారు.

అంతే! "సార్! మీరు... ఇంత ఎండలో..." అంటూ ఆశ్చర్యంగా ఒకడు, "ఎండ గురించి

సీరియల్ ఏమైనా వ్రాస్తున్నారా సర్?" అంటూ సెటైర్ వేస్తూ ఒకడు.

"అరేయ్ నువ్వుండరా! సార్! జీడిపాకంలా సాగిపోతున్న 'మీ చెప్పుకోండి చూద్దాం' సీరియల్ ఎన్నో ఎపిసోడ్ సార్?" అంటూ చేయి పిసికేస్తూ మరొకడు.

ఇంతలో "సార్ ఆటోగ్రాఫ్ ప్లీజ్" అంటూ జనాల మధ్యలోంచి ఎవరో తోస్కుని వచ్చి...


"ఒరేయ్ సార్ కి ఎండతగలకుండా గొడుగు నువ్వు పట్టుకోరా" అంటూ సోదిశ్రీ చేతిలో గొడుగు తీసుకుని ప్రక్కవాడికిచ్చాడు.

అలా నాలుగైదు నిమిషాలు ఉక్కిరి-బిక్కిరి చేసి పడేసి- ఎవరుమట్టుకువాళ్ళు వెళ్ళిపోయాక మాడు మండిపోతుంటే అర్థమైంది... చేతులు రెండూ పిసికేసి గొడుగు నొక్కేసారని.

ఒక్కసారిగా ఉదయభానుడి కిరణాలు తాకిడికి కళ్ళు బైర్లు గమ్మాయి.

అప్పుడు తెల్సింది సూర్యుడు అలాగే ఉన్నాడని... 'చచ్చానురో బాంబో.....' అనుకుంటూ నీడలోకి పరుగు తీస్తుంటే ప్లాట్‌ఫారం టైల్స్ మధ్య షూ స్టక్ అయి ఎగిరి మురికి కాల్వలో పడి పోయింది.

'ఛస్!' కోపంగా రెండో షూ కూడ కాల్వలోకి విసిరేసాడు. కాళ్లకు సాక్సుకూడా లేకపోవడంతో చుర్రుమన్నాయి.



ఈసారి దేవుడు కూడా కనిపించేసాడు. కసిగా వాళ్ల బావని తిట్టుకుంటూ కోటు... షర్టు.... చివరకు బనీనుతో సహా బెర్ముడా తప్ప అన్ని ఒక్కొక్కటీ విప్పేసి భుజాన వేసుకుని ఇంటికి తిరుగుముఖం పట్టాడు.

✦ ✦ ✦

"అమ్మా... జీ.... అమ్మా...జీ..." పిలిచాడు సోదిశ్రీ తలుపు దగ్గర నిలబడి.

"ఈ అడుక్కునేవాళ్లకి వేళాపాళా ఎండా కొండా ఏమీ లేదు. చూసావా వదినా... మిట్ట మధ్యాహ్నం పూట అమ్మా... బొమ్మా అంటూ పిలుస్తున్నాడు. ఇంట్లో ఎవరూ లేరు... వెళ్లు.. వెళ్ళు.." అరిచింది అమ్మాజి.

"అమ్మా... జీ... అమ్మా....జీ..." గట్టిగా అరవడం మొదలు పెట్టాడు సోదిశ్రీ.

"వదినా వాడెవడో వదిలేలా లేదు.. పోయి చూడు." అంది అమ్మాజి.

"అలాగే" అంటూ గోలశ్రీ తలుపు తీసి చూసి కెవ్వుమని కేకేసి ధబాల్న తలుపు వేసేసి

"అమ్మాజీ!... ఎవడో దొంగలా ఉన్నాడు. బట్టలన్నీ విప్పేసుకుని... ఒళ్లంతా నూనె రాసుకుని వచ్చాడు. మనం పట్టుకుంటే జారిపోతుందేమోనని కామోసు." అంది.


ఈసారి కాలింగ్ బెల్ నొక్కి-

"గోలమ్మా... గోలతల్లీ... నేను మీ తమ్ముడిని. అమ్మా...జీ... అమ్మా...జీ... ఏయ్... ఒసేవ్... నేనే.. తలుపు తీయవే." అని పిలువసాగాడు సోదిశ్రీ.

"చూసావా! దొంగకి మిమిక్రీ వచ్చును కుంటా. అచ్చు మచ్చు మా తమ్ముడు మాట్లాడినట్టు మాట్లాడుతున్నాడు."

"నాకెందుకో మీ తమ్ముడేమోనని అనుమానంగా ఉందొదినా." అంది అమ్మాజి.

"లేదు అమ్మాజీ వాడు ఖచ్చితంగా దొంగే... ఓ పని చేయ్ ... నువ్వు తలుపు తీయ్.. నేను ఈ కర్రతీసుకుని ఒక్కటేస్తాను..."



మళ్ళీ కాలింగ్ బెల్ మ్రోగింది.

"ఒసేయ్... ఏమే... నేనే..." అరుపులు వినపడుతున్నాయి.

"అదిగో చూసావా! ఆయనే అయ్యుంటాడు. నువ్వు సరిగ్గా చూసావాట దొంగోడేనం టావా?" అంది పాపం అమ్మాజి అనుమా నంగా.

"నీకేం అనుమానం అక్కర్లేదు... కావలిస్తే తలుపు తీసి చూడు" అంది గోలమ్మ.

అమ్మాజీ అలా నెమ్మదిగా తలుపుతీసిందో లేదో సోదిశ్రీ ఒక్కఉదుట్టున లోనికి రావడం... గోలశ్రీ చేతిలోని కర్రకు పని చెప్పి కాలితో ఓ తాపు తన్నడం... అమ్మాజీ నేనేమైనా తక్కువ తిన్నానా అని తను కూడా కసిగా తన్నడం... దెబ్బతో సోదిశ్రీ దబ్బున బొక్కబోర్లా పడి పోవడం క్షణాల్లో జరిగిపోయాయి.

బతికున్నాడో.. చచ్చాడోనని ఇద్దరూ బోర్లా పడినవాడిని ప్రక్కకు తిప్పి చూసారు.

అమ్మాజీ వాళ్ల వదిన గోలశ్రీతో కలిసి ఫుట్ బాల్ ఆడింది వాళ్ళాయన సోదిశ్రీనే అని తెలిసి ఒక్కసారిగా ఘొల్లుమంది.


గోలశ్రీ కూడా అమ్మాజీకి వంతపాడింది.


"అయినా దేవుడో... నా మొగుడిని నా చేతు ల్తోనే...కాదు... కాదు కాలితో...అయ్యో! నీకెంత కష్టమొచ్చిందిరో దేవుడో. అంటూ అమ్మాజి, ఓలమ్మో... నాతోడ బుట్టినవాడిని నాచేతుల్తోనే పొట్టను బెట్టుకున్నానమ్మో... నువ్వంటానే ఉన్నావే నా తల్లో...మీ బావ కథ కోసం వద్దన్నా ఎండలోకి వెళ్లి నీ ప్రాణాల మీదకు తెచ్చుకున్నావా నా తమ్ముడో..." అంటూ సోదిశ్రీ కలిసి గుండెల మీద పడి ఏడవసాగారు "మీరిద్దరూ నా గుండెల మీంచి లేవకపోతే ఇప్పుడు నేను నిజంగానే చచ్చిపోతాను" అంటున్నా వినకుండా.

"ఎలా ఉంది గురూ మన ఎపిసోడ్..." అంటూ అప్పటికే చమటలు కక్కుకుని స్పృహ తప్పి క్రింద పడి గిలగిలా కొట్టుకుంటున్న సత్తిబాబుని చూసి–

"యస్..! అక్కడ ఆ ఎపిసోడ్ లో 'సన్' స్ట్రోక్! ఇక్కడ నా 'పెన్' స్ట్రోక్ అనుకుని కసిగా నవ్వుకున్నాడు సత్తిబాబు.

ఎండాకాలం నవ్వులు







ఎండాకాలం-



చెరుకురసం

"అయ్‌బాబోయ్! ఎండలు మండిపోతున్నాయ్. నాన్ సచ్చి పోతున్నాను బాబూ! సెరుకు గెడలను పరపర నరికేసి మిషినీల ఎట్టి పిప్పి సేసేసి, నన్ను తయారుసేసి, నిమ్మకాయ పిండేసి, అల్లం ఏసేసీ నన్ను అమ్మిపారేత్తన్నారు. దానికి తోడు, సీపు ఐపుముక్కల్ని సిత్తాకొట్టేసి కలిపేత్తన్నారు. నన్ను బేగి తాగేసి, మీ దాహం తీర్సీసుకుంటున్నారు గానీ... మరి నాకూ ఉక్కపోస్త న్నాది. నానేటి తాగను?"

పుచ్చకాయ


"ప్రతోడు రావడం, మమ్మల్ని ఎత్తడం, నడ్డిమీద బాదడం, చెవిదగ్గర పెట్టుకుని బావుందో లేదో పరీక్షిస్తున్నట్లు నటించడం, చెవిదగ్గర పెట్టు కుంటే ఏం తెలుస్తుందసలు? మరీ కామెడీ ఏంటంటే... మాకు ఓ ఫిక్స్‌డ్ రేటంటూ పెట్టరు. కస్టమర్ వెంగళప్పలా కనిపిస్తే... మమ్మల్ని కిలో వందరూపాయలకు అమ్మేస్తారు. మరీ దారుణం ఏంటంటే... మమ్మల్ని కోసి ముక్కలు చేసి ప్లేటు పాతికరూపాయలంటూ అమ్మేస్తారు. అమ్మితే అమ్మనీ... అరే బజార్‌లో మామీద దుమ్ము పడకుండా కనీసం కేర్ తీస్కోరేం?!



కుండ

"యూవండీ! నన్నుబాగా కాలుత్తున్నారండీ. అసలే సూర్యుడుగారు... ఓ తెగ కోపంతో ఎండలు పేలుస్తుంటే వీళ్ళేమో నన్ను పొయ్యిలో పెట్టి కింద మంటపెట్టేస్తున్నారండీ. ఇంతా కష్టపడి మేము కాలాక కొనేవాళ్ళున్నారు చూశారు... అటుతిప్పి, ఇటు తిప్పి నీళ్ళు పోసి రంధ్రాలేమైనా వున్నాయేమోనని టెస్టు చేస్తారండీ. అసలే ఆకలితో కళ్ళు తిరుగుతుంటే... "ఇది బాగాలేదు" అని సింపుల్‌గా అనేస్తారండీ. ప్చ్! మా బాధ ఎవడికీ అర్థంకాదు.





మామిడికాయ

సంవత్సరమంతా నానా చావూ చచ్చి మా తల్లిదండ్రులు మమ్మల్ని కంటారు. అరే, ఈ మనుషులకు అసలు ఓపికనేదే వుండదేం! మేము పూర్తిగా పండకముందే ఆబగా మీదపడి తెంపేసి కెమికల్స్‌లో పడేసి "పండండి, పండండి" అంటారు. పండక చస్తామా? మిగతా పళ్ళన్నీ హాపీగా చలికాలం, వానాకాలం పండితే, మేము మాత్రం ఎండాకాలంలో పండి, తోపుడు బళ్ళమీద ఎండకు మండిపోవాలి. అంతా విధి. సరే, పళ్ళుగా పండినవాళ్ళం ఒక్కదెబ్బతో చస్తాం. ఊరగాయల అయిపోయే మా వాళ్ళ పరిస్థితి ఏమని చెప్పను? అందులోనూ ఈ తెలుగు వాళ్ళున్నారే... 'ఆంధ్రపిత', 'ఆంధ్రబామ్మర్ది' అంటూ ఒక్కో వంటకానికి ఓ పేరెట్టి మరీ మావాళ్ళను ఆవపిండి ఘాటులో, కారంతో కలిపి జాడీల్లో కుక్కుతారు. దానికంటే జైలుశిక్షే బెటర్.



-సీజన్‌గాళ్ళు

Drawings: Sangram






కొబ్బరిబొండాలు

"ఏమిరా... మమ్మల్ని ఎందుకిట్లా నరకతా వుండారు. అసలే, ఎవడికీ అందకుండా ఎక్కడో వంద అడుగుల ఎత్తున్నా పెరుగుతుంటే అక్కడికి కూడా ఎక్కి తెంపి తల నరికి మరీ తాగతుండారే! ఎండాకాలం వస్తే, ఎవడికి కావాల్సిన రేటుకు వాడు అమ్మిపారేస్తున్నారు."

ఎయిర్‌కూలర్


పదినెలలనుండే ప్రశాంతంగా రెస్టు తీసుకుంటుంటే, ధడేల్‌మని మా పొట్టలో బోరింగ్ పంపునీళ్ళు పోసి, లేపి, గ్యాస్ లేకుండా మమ్మల్ని వాడేస్తున్నారు. ఒరేయ్, మా చుట్టూ వున్న ఎండుగడ్డి బూజు పట్టిందిరా! కనీసం క్లీన్ చేసి వాడండిరా! కంపు భరించలేక చస్తున్నా.



గొడుగు

వర్షాకాలమే బెటర్! సీజన్‌లో కొన్నిరోజులే నాకు పనివుంటుంది. అదే ఎండాకాలమైతే... ప్రతిరోజూ చాకిరే! మలమల మాడి చావాల్సిందే! పొరపాటున ఏ విజయవాడకో, రామగుండానికో, కొత్తగూడానికో వెళ్ళామా... ముక్కులో దూదే!





ఐస్‌క్రీమ్

కొన్నేళ్ళక్రితమైతే... కేవలం ఎండాకాలంలో మాత్రమే మమ్మల్ని తినేవారు. ఇప్పుడలా కాదు. గాలిలో, వర్షంలో, తుఫాన్‌లో కూడా మమ్మల్ని తింటున్నారు. సినిమాల ప్రభావంతో... ఐస్‌క్రీమ్‌కు సీజన్‌తో సంబంధం లేకుండా పోయింది.




ఫ్రిజ్


హ్మ్! మాకూ కాలంతో పని లేదర్రా! చద్దికూడు, కూరగాయలతో పాటూ సర్వకాల సర్వావస్థలయందూ మాలో వుంచిన నీళ్ళే తాగడానికి అలవాటుపడితే ఇక వేరే నీళ్ళేం రుచిస్తాయి? ఎండాకాలం వచ్చిందిగా... ఇహ మా రేట్లన్నీ సర్రున ఎగబాకుతాయి.


సూర్యుడు


వరుణుడు, అగ్ని, వాయువు డ్యూటీలు సరిగ్గా చేసినా చెయ్యకపోయినా... నేను మాత్రం ఠంచనుగా చేస్తా! కావాలంటే గత వందేళ్ళ ఎండాకాలం రికార్డులు తీసి చూడండి. ఈ ఏడు ఇంకా చావబాది వదులుతా... నిమ్మకాయసోడా మీదొట్టు!



కండ్లకుంట శరత్‌చంద్ర











గంగాధర్ వడ్లమన్నాటి

ఫన్ పంచ్!



నవ్వుల్లో ముంచెత్తే సరికొత్త శీర్షిక

ఎండల్లో హాయ్ హాయ్...

"హమ్మయ్య మన చిన్నప్పటి ఫ్రెండ్సునంతా ఇప్పుడు ఈ ఫేస్‌బుక్ పుణ్యమా అని ఇలా కలిసాం. సంతోషంగా వుంది. కాకపోతే మండే ఎండాకాలం కదా ఒకటే చిరాకుగా వుంది" చెప్పింది సుధ.

అవునే బాబూ! ఈ ఎండాకాలం ఎండలకి నేను ఎంతో జాగ్రత్తగా చూసుకునే నా సిల్కీ జుట్టు కొబ్బరిపీచులా తయారైంది. ఛ, ఛ పైగా మా ఎదురింటి పిల్లాడు ఈ మధ్యగడ్డి జుట్టు ఆంటీ అని పిలుస్తున్నాడు. వెధవ" చెప్పింది కవిత చిరాకుగా ఎండవైపు చూస్తూ.


"నీ సమస్య ఇంకా నయం కవితా! నేను రోజూ ఈ ఎండల్లో స్కూటీపై తిరిగి, తిరిగి నా మొహం నల్లకుండ పెంకులా తయారైంది. స్కార్ఫ్ ఎప్పుడూ కట్టుకోబుద్ధి కాదు కదా మరి. ఇక మా వారు నా ముఖం చూసి 'నల్లబడ్డావ్, నల్లబడ్డావ్' అని ఈమధ్య నన్ను పూర్తిగా పొగడ్డమే మానేశారు. ఫ్చ్." చెప్పింది ఆశ మూతి విరుస్తూ.

"ఔను ఆశా! ఈ ఎండల వల్ల పొద్దున నుండి సాయంత్రం వరకూ ఇంట్లోనే ఏ.సి. వేసుకుని వుండిపోవటంతోనే సరిపోతోంది. వడ దెబ్బకి భయపడి కనీసం అలా రైతు బజారుకో, ఇలా సూపర్‌బజారుకో, అలాగే ఫ్రెండ్స్ ఇళ్ళకి కూడా వెళ్ళలేకపోతు న్నాను. మొన్న పేపర్లో చీరలపై యాభైశాతం డిస్కౌంట్ అనే ప్రకటన చూసి కూడా ఈ ఎండ లకి భయపడి ఇంట్లోనే వుండిపోవాల్సి వచ్చిం ది. ఛ ఛ" చెప్పింది సరళ దిగాలుపడిపోతూ.

"అవును డాలీ! మేమంతా ఎండలు మండే లా వున్నాయి అని గుండెలు పిండేలా అరు స్తుంటే నువ్వేంటిలా చిరునవ్వులు చిందిస్తు న్నావ్" అడిగింది సుధ ఆమెవంక మహాశ్చ ర్యంగా చూస్తూ.

"కొంపదీసి ఈ ఎండకి తల తిరిగి పైత్యం చేయలేదుకదా?"

"అదేం లేదు! నాకు ఎండంటే కొండంత ఇష్టం. సున్నుండంత ప్రీతి."చెప్పింది డాలీ చాలా ఉత్సాహంగా మరో చిన్న చిరునవ్వుతో.



"అవునా?" అడిగింది సుధ షాకవుతూ.

"అవును సుధా!... నాకు ఎండంటే చాలా ఇష్టం. చిన్నప్పుడు అదే నా బెస్ట్‌ఫ్రెండ్. ఎందుకంటే, నాకిష్టమైన మామిడి పళ్ళూ, తాటిముంజలు, బోలెడు కొత్త సినిమాలూ, నా స్కూలుకి సెలవులూ తెచ్చేది. అలాగే ఎండాకాలం మా అమ్మ పెట్టే ఒడియా లకి కాకులు నుండి నేనే కాపలాగా గొడుగు పట్టుకొని ఎండలో వుండి లంచంగా బోలెడు చాక్‌లెట్లు నొక్కేసేదాన్ని. ఇక ఎంత ఎండ వున్నా సరే,తెల్ల బట్టలేసుకునో, లేక గొడుగు పట్టుకునో అలాగే వడదెబ్బ భయం వుంటే నిమ్మరసం తాగైనా సరే ఎండల్లో హాయ్, హాయ్ అని తిరిగేసేదాన్ని. పైగా నా పేరు ఎం.డాలి. అంటే షార్ప్‌గా ఎండా, అందుకే ఐ లైక్ సమ్మర్" చెప్పింది సంతోషంగా.


"ఏడిసినట్టుంది. అప్పుడంటే చిన్నప్పుడు సరే. మరిప్పుడు ఎందుకో ఎండంటే అంత ఇష్టం?" అడిగిందామె.


"అదే మరి విధి. ఇప్పుడు నేను పెళ్ళి చేసుకున్న మా వారికి ఎయిర్‌కండీషన్స్, ఎయిర్ కూలర్స్, ఫ్రిజ్స్ అమ్మే పెద్దషాప్ వుంది.


మా బిజినెస్ ఈ ఎండాకాలంలోనే బాగా జరుగుతుంది కనుక ప్రతి సమ్మర్ సీజన్‌లో వచ్చిన లాభాల్లోంచి నాకు ఓ మాంచి బంగారం నగ కొంటుంటారు మా ఆయన. అందుకే ఎండలు ఎక్కువ కాసినా నేను హ్యాపీ. ఎందుకంటే, ఎండ వేడి కాస్త జోరుగా నా ఒంటికి తాకినప్పుడల్లా ఈసారి ఎండలుబాగానే కాస్తున్నాయి. కనుక మా షాపులో ఓ నాలుగు ఏసీలు ఎక్కువ అమ్ముడౌతాయి, దాంతో నాకు మరి కాస్త పెద్ద నెక్లెస్ రాబోతోంది అని అన్పిస్తుంటుంది.

అంటే ఎండ ఎప్పుడూ నాకు ఆనందం, అదృష్టం తెస్తుంది. అందుకే నాకు ఎండంటే హాయ్, హాయ్ అని ఆమె చెప్తుండగానే తన స్నేహితురాళ్ళంతా వడదెబ్బ తగిలినట్లు కొయ్యబారిపోయారు.

ధరల మంటలు







కథ

మాకు బ్రతకాలని వుంది

జీడిగుంట నరసింహమూర్తి

ఇవాళో రేపో ఫోను రావాలి మోహన్నుండి. వాడికి వేసవికాలం సెలవుల్లో కుటుంబ సమేతంగా వచ్చి ఒక నెలరోజుల పాటు మాతో గడపటం పరిపాటి.

మా ఇల్లు ఆత్మీయతకు నిలయం అంటుంటాడు. ఇక్కడ ఏ అడ్డుకట్టలూ ఆంక్షలూ వుండవంటాడు.

ప్రతి వేసవికాలంలోనూ మా ఇంట్లో మామిడి పళ్ళూ, తేగలు, పుచ్చకాయలు, ముంజెలు వుండాల్సిందే. అదేంటో కాని అవి అమ్ముకునే వాళ్ళు మా ఇంట్లో బుట్టలతో గుమ్మరించే వాళ్ళు. ఇక రాత్రిళ్ళు హాయిగా మేడమీద పడుకుని చిన్నప్పటి కబుర్లనుండి ప్రస్తుత రాజకీయాలు, సినిమాలు మామధ్య అలవోకగా దొర్లిపోతుండేవి.

ఎందుకో ఈ వేసవి కాలం తలుచుకుంటూంటేనే టెర్రర్ పుట్టుకొస్తోంది. ఈ మధ్య కాలంలో వానలు లేవు, పంటల్లేవు. కూరగాయలు దొరకటం లేదు. ఇంకోప్రక్క మండే ఎండలు. విపరీతమైన కరెంటు కోత. రోజుకు రెండుగంటలు కరెంటు వుంటే మహాభాగ్యం. పూర్వంలా పళ్ళమ్మే వాళ్ళు లేరు. ఇక మామిడి పళ్ళయితే సరే. కేవలం ధనవంతులు మాత్రమే కొనుక్కోగలరు.

ఇలాంటి దుర్భరమైన పరిస్థితిలో ఈ వేసవిలో మోహన్ మాతో గడపాలనుకోవటం సాహసోపేతమైన కార్యం అనుకోవాలి.

ఇక్కడి పరిస్థితులు చూచాయగా చెప్పాను.

"ఏం ఫర్వాలేదోయ్! నీ దగ్గర మాకేమిటోయ్ ఇబ్బంది? ఇన్నాళ్ళూ హాయిగా వుండిపోవటంలేదా? అన్నట్లు మాతోపాటు విసురుకోవటానికి విసనకర్రలు కూడా తెస్తున్నానులే. కరెంట్ లేనప్పుడు విసురుకోవచ్చు" అన్నాడు మోహన్ నవ్వుతూ.



మోహన్ కుటుంబంతో వస్తున్నాడంటే అందరికీ ఆనందంగానే వుంది... కాని ఈ మండువేసవికాలంలో ఇంతమందికి పాలూ, పెరుగూ ఎక్కడినుండి సమకూర్చాలి? రెగ్యులర్‌గా పాలు పోసేవాడి గేదె వట్టిపోయిందని పాలు తగ్గించేశాడు.

వాడంటే నెలకు ఎంత డబ్బిస్తే అంత నోర్మూసుకొని తీసుకునేవాడు. మరిప్పుడు ఎలా వేక్కురావాలో ఒక పట్టాన మా ఆవిడకు అర్థం కాలేదు. ఈ సమస్యకు సమాధానం దొరక్క మా ఆవిడ, మా అమ్మకు, మా వంటావిడ వెంకాయమ్మకు అప్పగించింది.

ఈ సందర్భంగా మా అమ్మగారు నా దగ్గర ఒక ప్రపోజల్ తీసుకువచ్చింది. అదేంటంటే ఈ వేసవికాలంలో కనీసం రెండులీటర్లు పాలిచ్చే గేదెను కొంటే కాని ఇంటిల్లిపాదికి కనీసం మజ్జిగనీళ్ళు తాగే అవకాశం దొరకదని, లేకపోతే వచ్చే ఆ చుట్టాలతో సహా అందరూ మాడి మసైపోవాల్సి వస్తుందని సూచన ప్రాయంగా అందర్నీ హెచ్చరించింది.

దీనికి సదరు వంటమనిషి వెంకాయమ్మ గారు తన సంపూర్ణ మద్దతు పలికింది.

గేదె పేరెత్తగానే నాకు చిర్రెత్తుకొచ్చింది.

గతంలో ఒకసారి గేదెను కొని శృంగ భంగమయ్యింది. మర్రాడలులాంటి పాలిచ్చే ఆ గేదెకు దిష్టి తగిలి ప్రాణంమీదకు వస్తే నోర్మూసుకొని ఆ గేదె ఓనర్‌కు అప్పగించేయాల్సిన

పరిస్థితి దాపురించింది. ఇంకా ఆ దెబ్బనుండి పూర్తిగా కోలుకోనేలేదు. మళ్ళీ ఇంకో ప్రపోజల్ వచ్చేసరికి ఏం చెయ్యాలో తెలియక సందిగ్ధావస్థలో పడ్డాను. కాని ఈ వేసవికాలంలో అంతంత డబ్బు పెట్టి రెండు కుటుంబాలను సాక గలిగే శక్తి నాకు లేదని అన్పించాక వెంకాయమ్మకు సంతనుండి గేదెను కొనే పనికి పురమాయించాను.

ఈసారి నేను చేస్తున్న ధైర్యానికి నన్ను నేనే అభినందించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.


మా వంటావిడ వెంకాయమ్మ అనుకున్న షెడ్యూల్ ప్రకారం సంతకు బయలుదేరింది.

అర్థరాత్రి రెండూ మూడవుతోందనగా వెంకాయమ్మా, ఆవిడ వెనుక గేదె, దాని వెనుకే దూడతో దర్శనం అయ్యింది. ఇంకో ప్రక్క తెల్లవారగట్ల ట్రయిన్‌లో మా మోహన్ కుటుంబం ఊడిపడింది.

ఎప్పుడు తెల్లవారుతుందా గేదెపాలు ఎప్పుడిస్తుందా అని మా కుటుంబం యావత్తూ కళ్ళల్లో వత్తులేసుకుని చూడసాగారు.

“అయ్యగారూ ఈ పూట గేదెపాలను దూడకే వదిలేద్దాం. మైళ్లకొద్దీ నడిచి వచ్చింది. దాన్ని శ్రమపెట్టదలచుకోలేదు” అని ఆల్టిమేటమ్ ఇచ్చింది వెంకాయమ్మ.

“ఏడ్చినట్టుంది. ఒక ప్రక్క మా మోహన్ కుటుంబం మొత్తం దిగబడ్డారు. ఏదోలే వాళ్లొచ్చే సమయానికి గేదె వచ్చిందనుకుంటే ఇప్పుడు ఈ ఫిటింగ్ ఏమిటి?” అని వెంకాయమ్మ మీద విరుచుకుపడ్డాను.



ఒక శుభముహూర్తాన వెంకాయమ్మ గారు పెద్ద చెంబు పట్టుకుని పాలు పితకటానికి వెళ్ళింది. ఆవిడతోపాటు యావన్మందీ అక్కడ సాక్షీభూతాలుగా నిలబడ్డాం.

“అయ్యగారూ! మన గేదెకు ఇక్కడ పరిసరాలు అలవాటు పడాలి. కొత్తదనం పోవాలి. అందుకే ఈ రోజుకు అరలీటరు పాలే ఇచ్చింది. ముందు ముందు పాలు వృద్ధి చెందుతాయి. కంగారుపడకండి” అంది వెంకయమ్మ అరలీటరు పాలు పిండి నేనెక్కడ తిడతానోనని కంగారుపడుతూ.

ఇక నాకు ఆ రోజుకు బయట ఇంకో రెండు లీటర్లు పాలు కొనక తప్పలేదు.


నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లు రోజురోజుకు మా గేదెపాలు ఇంకా తగ్గిపోసాగాయి. పైకి మాత్రం “మీరు చూస్తూ వుండండి. రెండులీటర్లు పాలు పిండి తీరుతాను”అని శుష్క శపథం చేసింది వెంకాయమ్మ.


“ఏం అంత భరోసాగా చెప్తున్నావ్. నీళ్ళు బాగా కలిపేస్తావా?” అన్నాను మండిపడుతూ.


వెంకాయమ్మ ఉలిక్కిపడింది. అప్పటికే ఆవిడ రెండురోజులుగా కొన్నినీళ్ళు కలుపుతూ వస్తోంది.

మోహన్ కుటుంబం మేడమీద పడుకున్నారన్నమాటే కాని వాళ్ళకు కాలుతున్న అట్లపెనం గుర్తుకు వస్తోందిట. సాయంత్రం ఏడయ్యేసరికి నీళ్ళు చల్లితే లోపల్నుండి సెగలూ, పొగలూ చుట్టుముడుతన్నాయిట. ఉదయంపూట నిర్విరామంగా కరెంటుకోత, స్నానం చేద్దామంటే నీళ్ళకొరత, అన్నంలో చూరునీళ్ళ మజ్జిగ. ఇక ఉదయం ఒకపూట చూరునీళ్ళలాంటి కాఫీ, కనుచూపుమేరలో కన్పించని ముంజెలు, మామిడిపళ్ళు, తేగలు అమ్మేవాళ్ళు.

ఇవన్నీ చూశాక ఈ వేసవిలో ఎందుకొచ్చామురా భగవంతుడా అని వందసార్లయినా అనుకొని వుంటారు మా మోహన్ కుటుంబం.




బయట ఎండలు మండిపోతున్నాయంటే
ఏంటో అనుకున్నా...
నిజమేనే పారిజాతం!
వడ్డెపల్లి వెంకటేష్
ఈ ఎండలకు తట్టుకోలేక...
నా నీడ కూడా... పారిపోయిందే..!
వడ్డెపల్లి వెంకటేష్
ఎంత ఎండకు తిరిగినా... కలర్ షేడ్
కావడమంటూ ఉండదోదినా.. మా ఆయనికి!
అందుకే ఏరి కోరి
చేసుకున్నా!
వడ్డెపల్లి వెంకటేష్
..ఎండలకు తట్టుకోలేక...
హిమాలయాలకు
వచ్చా సామి..
తపస్సుకు
కాదు!
వడ్డెపల్లి వెంకటేష్



కథ

ఎండొస్తే... మండిస్తే

ఎమ్.వి.జె.భువనేశ్వరరావు

"సతీష్ ఆఫీస్‌కి బయలుదేరి వెళ్ళాడో లేదో ఇంట్లో ఫోన్ ఒకటే మ్రోగటం మొదలైంది.

శకుంతల సతీష్‌కి సెండాఫ్ చెప్పి ఇంట్లోకి పరుగులు తీసి ఫోనెత్తింది.

"శకూ... నేను డిసైడయిపోయానే... నిన్ను పెళ్ళి చేసేస్కుందామనుకుంటున్నాను..."

బావ సుబ్బారావు డైరెక్ట్‌గా అడిగేసరికి అదిరిపడింది శకుంతల.

కొంచెంసేపు నోటినుండి మాట రాలేదు.

వెంటనే తమాయించుకుని–

"నువ్వేనా బావా... మాట్లాడుతున్నది? నాకే ఫోన్ చేశావా... లేకపోతే వేరెవరో గర్ల్‌ఫ్రెండ్‌కి వెళ్ళాల్సిన 'కాల్' నాకొచ్చేసిందా?" సూటిగా అడిగేసింది.

"నేనేం పొరపాటునో... గ్రహపాటునో... రాంగ్‌కాల్లో, బ్యాడ్‌కాల్లో చెయ్యలేదు. నా మరదలు శకుంతలకే చేశాను. ఇప్పుడు దాంతోనే మాట్లాడుతున్నాను కూడా"అన్నాడు.

సుబ్బారావు స్టయిలేంటో అర్థం కాలేదు... ఇక లాభం లేదనుకుని.

"మరి అక్కనేం చేస్తావ్?" అడిగింది.

"అవన్నీ నీ కెందుకు... నువ్వు నన్ను పెళ్ళి చేస్కుంటావా, లేదా? నీ కిష్టమా... కాదా... అది నాకు చెప్పంతే...."

సుబ్బారావు బుద్ధి ఏమైందో తెలీటం లేదు.

"సరే బావా! వచ్చేజన్మలో కావాల్సిన పని, తీరాల్సిన కోరిక ఇప్పుడే నెరవేరిపోతున్నది కాబట్టి నేనొచ్చేస్తా... బట్... వన్ కండిషన్... కాదు, కాదు కొన్ని కండిషన్లు"

"కండిషన్లు... కమీషన్లు కాదు.. నీకేం కావాలో చెప్పెహె..."

"అక్క వుంటేనే నేనూ వుంటా... అయితే చిన్న పరీక్ష... వచ్చే మే నెలంతా మీ ఇంట్లోనే వుంటా... ఎండాకాలమంతా చల్లగా గడిచిపోవాలి... ఇంట్లోకి అన్ని గదుల్లోనూ ఎ.సి. వుండాలి. ఆఖరికి వంటగదిలో కూడా! గ్యాస్ స్టవ్ అయితే మంట వుంటుంది కాబట్టి ఎలక్ట్రిక్ కుక్కర్లతోనే వంట కానిచ్చేయాలి. త్రాగటానికి చల్లని నీళ్ళు మిట్ట మధ్యాహ్నం సైతం అందుబాటులో వుండాలి. ఒక్క నిముషం కూడా పవర్‌కట్ అయితే ఒప్పుకోను. వెంటనే వెళ్ళిపోతా... మరొక్క విషయం... దోమ పిల్ల కన్పించినా సరే నేను భరించలేను..."

"ఇంకా.. ఇంకా... ఏం కావాలో చెప్పు..."

"తినటానికి కావల్సినన్ని వాటర్ మిలాన్‌లు ఇంట్లో స్టాక్ వుండాలి. అన్ని రకాల కూల్ డ్రింక్సుతో ఫ్రిజ్ నిండిపోవాలి. అవసరమైనన్ని కొబ్బరి బొండాలు తాజావి ఎప్పటికప్పుడు అందుబాటులో వుండాలి.

సమ్మర్ కాబట్టి అన్ని వెరైటీల మామిడి పళ్ళు తీసుకొస్తూ వుండాలి. కరివేపాకు, అల్లం కలిపిన కమ్మని మజ్జిగ కూడా కుండల్లో నాకు దొరకాలి..."

"ఇంతేనా నీకోసం ఏం కావాలన్నా ఏర్పాటు చేస్తా... ఇంకా... ఇంకా... ఇంకా... కమాన్ చెప్పు..."

"ఇంట్లోనుండి బయటికెళ్తే... నేను ఎండను చూడకూడదు. ఎండాకాలం కాదిది... శీతాకాలం అన్నట్టు వుండాలి. ఎయిర్ కండిషన్ వున్న లగ్జరీ కారు డ్రైవర్‌తో సర్వసన్నద్ధంగా వుండాలి... కూలింగ్ తగ్గిందంటే... నీకు కోటింగే..."


"ఓస్... అంతేనా..."

"అంతేకాదు... అంతు లేనన్ని కోరికల చిట్టా వుంది. నేను టూర్ తీసుకెళ్ళమని అడగటమే తరువాయి నువ్వు వెంటనే తీసుకెళ్ళాల్సిందే...

అరకులోయో, ఊటీయో అయితే నేనొప్పుకోను. స్విట్జర్లాండులోని జుంగ్‌ఫ్రూ మీదికో... మౌంట్ టిట్లిస్ పైకో తీసుకెళ్ళాలి.

మంచు కురుస్తూ వుండగా అక్కా, నేనూ డ్యాన్స్ చేస్తూ... ఆటలాడుకుంటుంటే చిరాకు పడకుండా నువ్వు ఫోటోలు తీయాలి. ఫ్రేం టూ ఫ్రేమ్ వీడియో తియ్యాలి. నాకిష్టమైన చోటకే తీసుకెళ్ళాలి. నాకిష్టం లేని ప్రదేశం ఎవరెస్ట్ శిఖరమైనా నేను రాను."

"శకూ... ఇంతేనా నీ కోరికలు? వరాలిచ్చే దేవుడే పతిదేవుడిలా అవతారమెత్తి అన్నీ తీర్చే




స్తానంటే ఇంకా ఆలోచిస్తావేం... కమ్మాన్..." తొందరపెట్టాడు.

సిల్క్‌చీరలూ, ఉప్పాడవి, మంగళగిరి అని పేరు చెప్పి నువ్వేం తెచ్చినా నేనిష్టపడను. సమ్మర్ స్పెషల్ కాటన్ చీరలతో శరీరపు ఉష్ణోగ్రత చల్లబడిపోవాలి...

కాని నాక్కావాల్సిన వెరైటీ డిజైన్లూ, కలర్స్‌తో ఆ కాటన్‌చీరలు తయారవ్వాలి.... అంతేకాదు, సముద్ర ప్రయాణం చెయ్యాలని నాకనిపిస్తే వెంటనే ఏర్పాటు చేసెయ్యాలి. టైటానిక్ షిప్లో ప్రయాణం చేసి ఉత్తర ధృవం వేపో, దక్షిణ ధృవం వేపో తీసుకెళ్ళాలి. ఈ ఎండలకి దూరంగా... మండే ఉష్ణోగ్రతలు భారం కాకుండా అంటార్కిటికా మంచుఖండం లోనికి నన్ను తీసుకెళ్ళిపోవాలి. అక్కడ నుండి తిరిగి రావటమంటూ జరిగితే ఇక్కడ ఎండాకాలం ముగిసిపోయిన తర్వాత మాత్రమే."

"క్విక్... శకూ!... మనకంత టైమ్ లేదు. మనమొక నిర్ణయం తీసేసుకున్నాక ఇప్పటికే ఇరవై నిమిషాలు, పన్నెండు వందల సెకండ్లు సమయం వృథా అయిపోయింది. ఇక ఒక సెకనుకూడా వ్యర్థమైనా మన నిర్ణయానికి అర్థం లేనట్లే. వెంటనే... ఇంకేం కావాలో చెప్పేసెయ్..." రెట్టించాడు.

"అవును... నిజమే బావా... జాబిల్లి పిలిచినా లేక ఈ భూమ్మీద ఎండాకాలం ఆగక పోయినా నాకు చెమటన్నదే పట్టకూడదు. నా శరీరంపై స్వేదబిందువు కన్పించిందా... ఇక నేను నీకు కన్పించను.



ఈ కండిషన్లన్నింటికీ నువ్వు అంగీకరిస్తే కనీసం అంగీకరించానని ఒప్పుకుంటే... మాట తప్పనని మాటిస్తే... పెట్టే బేడా సర్దేసుకుంటా... సూట్‌కేసులతో నీ సన్నిధికి చేరిపోతా... కమాన్ తొందరగా నీ రెస్పాన్సేంటో చెప్పు బావా" సుబ్బారావుని మరింత తొందర పెట్టింది.

సుబ్బారావు ఆలోచించుకునే లోపలే... "బావా.. అక్కకోసారి ఫోన్ ఇవ్వు బావా..." చెప్పింది.

"అక్కా... నేను శకుంతలని మాట్లాడుతున్నాను. బావకో ట్రీట్‌మెంట్ ఇచ్చాను. ఎండాకాలం నీకు మండే కాలం కాదు... మంచు కురిసే కాలం. శీతల పవనాలు నీతో పయనించే కాలం. నీక్కావల్సినవన్నీ చెప్పేశాను. నేనేం చేశాననిగాని... ఏం చెప్పానని గాని అడగకు. హాయిగా ఎదురుచూడంతే. బావ ఎన్నెన్ని అద్భుతాలు చేస్తాడో..." గలగలా నవ్వింది శకుంతల.


ఆనందంగా చెల్లెలు మాటలు వింటూనే సుబ్బారావు కందించింది ఫోన్ శకుంతల అక్క రాజ్యలక్ష్మి.

"ఇవన్నీ ఏర్పాటు చేసేస్తున్నాను... తప్పకుండా వస్తావు కదా... శకుంతలా నువ్వు..." అమాయకంగా అడిగాడు సుబ్బారావు.

"ముమ్మాటికీ బావ... నేనడిగినవన్నీ నువ్వు ఎరేంజ్ చేసేయ్. నేను రాకపోతే ఒట్టు... ఎదురుగా వున్న కేలండర్ పై నున్న 'ఏప్రిల్ ఫస్ట్'తేదీని చూస్తూ కిసుక్కున నవ్వేసింది.

ఎందుకు నవ్విందో అర్థం గాక 'ఏప్రిల్ ఫూల్' అయ్యానని తెలుసుకోలేక సిల్లీ సిల్లీగా పరుగెత్తాడు ఫూర్‌ఫెలో సుబ్బారావు.

భర్త తర్వాత ఏం చేయబోతున్నాడో అనుకుంటూ ఆసక్తిగా అటువేపే చూడసాగింది రాజ్యలక్ష్మి.











బండి రవీందర్...



కథ



మండించే సూర్యుడు


అల్లం శశిధర్

వేసవికాలం వచ్చిందంటే ఏం జరుగుతుంది?

ఎండలు ముదురుతాయి.... పిల్లలకు సెలవులు వస్తాయి.... కరెంట్ కోతలు పెరుగుతాయి... ఉక్కపోత మొదలవుతుంది... చెమటలు తడిపేస్తాయి... గొంతెండిపోతుంటుంది.... నీటి ఎద్దడి పెరుగుతుంది.

ఇవన్నీ మనకు అలవాటైపోయాయి. ఏం చేస్తాం! బ్రతకాలంటే భరించక తప్పదు కదా!

చాలాకాలం నించి భరిస్తూనే వున్నాం కదా! అయినా నేనెప్పుడు వీటిని పట్టించుకోలేదు. నేనేకాదు, ప్రతీ ఒక్కరు నాలా అడ్జెస్ట్ అయి పోతూనూ వుంటారు.



కానీ... మండే సూర్యుడు ఎండ వేడితో పెట్టే హింసకంటే మా బాస్ సూర్యారావు తన పాటలతో పెట్టే చిత్రహింస పెద్దదేం కాదన్నది పచ్చి నిజం.

సూర్యారావుగారు నేను పనిచేసే కంపెనీలో నాకు బాస్... ఆరు అడుగుల ఎత్తులో బలంగా వుంటాడు. వ్యక్తిగతంగా మంచివాడే... పని చేయడంలో గానీ... చేయించడంలో కూడా పనిమంతుడే. కలుపుగోలు మనిషి... చిన్నా పెద్దా తేడా వుండదు. తెలియని విషయాన్ని విడమర్చి చెబుతాడు. ఎదుటి మనిషికి బోధించడం అంటే ఆసక్తి... ఎవర్ని పల్లెత్తుమాట అనడు. అందరూ అతన్ని అభిమానించేవారే.

ఆఫీసులో మాత్రం సూర్యుడు కాదు... చంద్రుడు.

ఇక ఆఫీసునుంచి బయటికి వస్తే చాలు ఆయనతో వుంటే మండే సూర్యునితో వున్నట్టుంటుంది.

తలనొప్పి కలిగిస్తాడు.

టెన్షన్ పుట్టిస్తాడు. చెమటలు పట్టిస్తాడు. కారణం ఏంటంటే అతనికి పాటలు పాడి ఎదుటివ్యక్తికి వినిపించాలనే పిచ్చి.

తనకు తాను గొప్పగాయకుణ్ణి అని అనుకుంటాడు. గొంతు బాగోదు. శృతి తెలియదు. పాడుతుంటే గాడిద ఓండ్రు పెడుతున్నట్టుంటుంది.

ఒకసారి సినిమాల్లో పాడాలని ఒక సంగీత దర్శకుణ్ణి కలిస్తే... ఆయన ఈయన గొంతు విని ఒక గదిలో తీసుకెళ్ళి మరి ఏం చేశాడో కానీ... అప్పటినించి సినిమాల్లో ట్రై చేయండి అంటే కస్సు... బుస్సు మంటాడు.

ఒక ఆదివారం నన్ను ఇంటికి భోజనానికి రమ్మన్నాడు.

నాకు ఆయన పాటల పైత్యం తెలుసు కదా... వెళితే భరించలేని టార్చర్... హింస... అసలే ఎండలు... పైనించి ఈయనగారి గొంతులోంచి గాండ్రింపుల శబ్దం...

అబ్బో భరించలేమని అర్జంట్ పనుందని చెప్పి ఆ రోజుంతా ఎంత ఎండగా వున్నా బయట తిరగాలని నిర్ణయించుకున్నా. ఇంట్లోకి వచ్చి చూసినా చూస్తాడు... అలాంటి మనిషి మరి.

పదిగంటలకే ఇంట్లోంచి బయటపడ్డాను.

చెమటలు కారుతున్నా రోడ్లమీద తిరిగాను.


బస్ ఎక్కి పిచ్చిగా ప్రయాణించాను. సినిమాకెళ్ళాను. పార్కులో తిరిగాను... కూల్‌డ్రింకులు తాగి దాహం తీర్చుకున్నాను. అలా రోజంతా ఆ మండే సూర్యుడితో గడిపాను. అయినా భరించాను.

సాయంత్రానికి ఇంటికి వచ్చి స్నానం చేసి రెస్ట్ తీసుకుంటున్నాను. మరి నేను ఇంటికి వచ్చిన విషయం ఆయనకు ఎలా తెలిసిందో... కానీ... కోడిపిల్లను ఎత్తుకెళ్ళే గద్ద వాలినట్టు నాముందు వాలి... నా పెడరెక్కలు విరిచి పట్టుకొని ఖైదీని కోర్టుకు తీసుకెళ్ళినట్టు నన్ను ఆయన ఇంటికి లాక్కెళ్ళి కట్టేసి మరి మూడు గంటలు పాటలు పాడి ప్రాణాలు తోడేసి... పిచ్చెక్కించి... జీవితంమీద విరక్తి కలిగించి... ఆయన సరదా తీర్చుకున్నాడు.

అందుకే వేసవిలో మండే సూర్యుడు ఎండ వేడిలో మండడం ప్రకృతి ధర్మం.

ఈ లోకంలో కొందరు మనుషులు తమ సరదాల కోసం ఎదుటి వ్యక్తిని టార్చర్ పెట్టడం మన దౌర్భాగ్యం.

సమ్మర్ హ్యూమర్


ముందే సమ్మర్... పైగా
సూర్యునికి బాగా జ్వరం...
అందుకే వేడి అదిరి పోతోంది!!
బాండేజ్ అంతే
స్వెట్టర్తో చుట్టుకుంటే జ్వరం
తగ్గుతుంది అన్నారు!!
ఈ సారి యండలు
దంచేస్తున్నాయి కద
చూస్తారా!!
మావారు ఉక్కపోతను
అస్సలు భరించలేరు పిన్ని!
అబ్బే... ఒన్లీ సమ్మర్లో
మాత్రమే ఈ హిమాలయాలకొచ్చి
తపస్సు చేసి వెళ్ళిపోతుంటా!!



మోపూరు రామశేషు

గొటూ లాఫ్!

ఎండాకాలం - ప్రేమ

సుబ్బారావు సుబ్బలక్ష్మిల ప్రేమ మే నెల ఎండలా పీక్ స్టేజ్‌లో వుంది.

శీతాకాలంలో మొదలైన వారి ప్రేమ ఇప్పుడు ఎండాకాలం వరకు వచ్చింది.

సాయంత్రం ఐదు గంటలకు సుబ్బలక్ష్మి రమ్మన్న లవర్స్ పార్క్‌కు వచ్చాడు. "ఇప్పుడు టైమ్ ఎంత" ఎంత సౌమ్యంగా అడుగుతున్న, సుబ్బలక్ష్మి గొంతులో కరకుదనం చూసి కంగారు పడ్డాడు సుబ్బారావు వాచి చూస్తూ.

"ఆరు ఇరవై" అన్నాడు.

లేటెందుకు అయ్యిందో సుబ్బారావు చెప్ప బోయాడు. సుబ్బలక్ష్మి తన చేతిలోని కర పత్రికలో ప్రచురించిన కథను చూపిస్తూ "మొన్న లేటుగా ఎందుకు వచ్చావో నువ్వు చెప్పిన కథను యాస్టేజ్‌గా రాసి ఈ పత్రికకు పంపిస్తే ప్రచురించారు" సంతోషంగా చూపిం చింది సుబ్బలక్ష్మి. టాపిక్ డైవర్ట్ చెయ్యడానికి ఇదే సరి అయిన సమయమని భావించిన సుబ్బారావు "అయితే ఈ సంతోష సమయాన్ని మనం సెలబ్రేట్ చేసుకోవాల్సిందే పద పాని పూరి తిందాం" అన్నాడు.

"ఎండాకాలం కద్సార్... పాని లేదు ఓన్లీ పూరి వుంది ఇవ్వమంటారా ?" గారపట్టిన తన పళ్ళన్నీ కనపడేలా నవ్వాడు, పాని పూరి అమ్మేవాడు.


ప్రక్కనే ఐస్‌క్రీమ్ పార్లర్ కనపడడంతో ఇద్దరూ అక్కడకు వెళ్ళారు.

"ఎండాకాలం కద్సార్ - కరెంటు లేదు ఓన్లీ క్రీముంది ఐస్ లేదు" చెప్పాడు ఐస్‌క్రీమ్ అమ్మేవాడు. ఇక విధిలేక ఐస్ లేని క్రీముని త్రాగి బయటకు వచ్చారు.

ఇద్దరూ పార్క్‌లో కూర్చుని వున్నారు. గాలికి ఎగురుతున్న సుబ్బలక్ష్మి ముంగురులను సవరిస్తూ "మన పెళ్ళెప్పుడు" అడిగాడు సుబ్బా రావు. "మన పరిచయం అయ్యి మూడు నెల లేగా అయింది. ప్రేమించుకోవడం బోరు కొట్టినప్పుడు పెళ్ళి చేస్కుందాం.

ఆ మాటతో సుబ్బారావు ముఖం మాడ్చు కుని కూర్చున్నాడు. "ఆ ముఖం చూడలేక ఛస్తున్నా, కొంచెం నవ్వు ముఖం పెట్టండి. నేను ఏదో వేళాకోళానికి అలా అన్నాను. ఈ రోజే మా ఇంట్లో మన విషయం చెప్పేస్తాను" అని చెప్పింది సుబ్బలక్ష్మి.

"త్వరగా మన విషయం తేల్చేయి. ఎండా కాలంలో ఇలా చెమటలు కక్కుకుంటూ పార్కు ల చుట్టూ తిరిగే శ్రమ తగ్గుతుంది" చెప్పాడు సుబ్బారావు ఆనందంగా.



సుబ్బలక్ష్మి ఇంట్లో అడుగు పెట్టింది.

సుబ్బలక్ష్మి తల్లి గుండెలు బాదుకుంటూ, ముక్కు చీదేస్తూ టీవి చూస్తుంది.

"ఏమైంది" సుబ్బలక్ష్మి అడిగింది కంగా రుగా.

"రామ్మా ! తల్లీ సమయానికి వచ్చావు. ఆ దేవుడి గుండెరాయి కాకపోతే ఏంటి..." అంటూ ఇంకా ఏదో చెప్పబోయింది.

"నస ఆపి విషయం చెప్పు" సుబ్బలక్ష్మి కోపంగా అంది. "ఆ జీడి పాకం సీరియల్‌లోని వసంతకి ఇప్పుడే ఇరవై ఏడవ సంబంధం తప్పిపోయింది" బొంగురు పోయిన గొంతుతో చెప్పాడు సుబ్బలక్ష్మి తండ్రి.

"కన్న కూతురి పెండ్లి విషయం కంటే ఆ దిక్కుమాలిన సీరియల్‌లో ఎవరికో ఏదో జరి గిందని బాధపడ్తునట్లున్నారు" అసహనంగా అంది సుబ్బలక్ష్మి.

"ఎంతమాటన్నావు తల్లీ !"బాధగా చెప్పాడు సుబ్బలక్ష్మి తండ్రి..

"అయితే వినండి నేను సుబ్బారావు ప్రేమిం చుకున్నాం. పెళ్ళి చేసుకోవాలనుకుంటు న్నాం" చెప్పింది సుబ్బలక్ష్మి.

ఇంతలో సుబ్బలక్ష్మి తల్లి "నో" అంటూ కేక పెట్టింది. కరెంట్ పోయింది. సీరియల్ ఆగిపోయింది. "నేను" 'నో' అరిచింది. కరెంట్ పోయినందుకు, ఈ పెళ్ళి కూడ నాకు ఇష్టం లేదు. అందుక్కూడా 'నో' చెప్పింది తల్లి.

"నీ పెళ్ళి విషయంలో మీ అమ్మమాటే నా మాట" సుబ్బలక్ష్మి తండ్రి లోపలికి వెళ్ళి పోయాడు.


✦✦✦

అంగరంగ వైభవంగా సుబ్బారావు సుబ్బ లక్ష్మిల పెళ్ళి జరిగిపోయింది. మొదటి రాత్రి పాలగ్లాసుతో లోపలికి వచ్చింది సుబ్బలక్ష్మి.

కిటికిలోనుండి వెన్నెలను ఆస్వాదిస్తున్న సుబ్బారావుకి దగ్గరగా వచ్చి నిలబడింది సుబ్బలక్ష్మి. పాల గ్లాసు ప్రక్కన పెడుతూ "మన పెళ్ళి జరగటం ఇప్పటికి కలలాగే వుంది. మా అమ్మానాన్నలను ఎలా ఒప్పిం చావు" అడిగింది. సుబ్బలక్ష్మిని దగ్గరగా తీసు కొని "మీ అమ్మానాన్నలకు సీరియల్స్ పిచ్చి. ఎండాకాలంలో పవర్ కట్ కదా! అందుకే ఇన్వర్టరు తెచ్చి బిగించాను.అప్పుడే మన ప్రేమ విషయం చెప్పి ఒప్పించాను" చెప్పాడు సుబ్బా రావు. ఇంతలో కరెంటు పోయింది.

"స్విచ్చాఫ్ చేసే పని కూడా లేకుండా కరెంట్‌పోయిందన్న మాట" సుబ్బారావు సుబ్బ లక్ష్మి చెవిలో చెప్పాడు.





కరెంట్ ఖర్చులేని ఏసీ

కథ

తేజప్రియ

"**క**రెంట్ బిల్" అన్న కేకకు లుంగీ సరిచేసుకుని బయటకు అడుగుపెట్టాడు మిస్టర్ నారద.

అలా అడుగు పెట్టాడో లేదో బాణంకు మల్లె వచ్చి మొహానికి తగిలిన బిల్లును తీసుకొని అదిరిన చెంపను రుద్దుకుంటూ బిల్ విసిరిన వాడిని తిట్టుకుంటూ బిల్ ఎంతయ్యిందో చూసాడు.

వెంటనే కరెంట్ షాక్ కొట్టిన కాకికి మల్లే గడగడా వణికిపోయాడు.

"ఏంటండీ?" అంటూ వచ్చింది మిసెస్ నారద.

"నాకేమో ఇంత ఉక్క పోస్తుంటే మీరేంటీ? శీతాకాలం రాత్రి చలిలో షాల్ కూడా లేకుండా బయట నుంచున్నట్లు అలా వణుకుతున్నారు?" అంటూ కాళ్ళ క్రింద వేడి పెనం వున్నట్టు అనిపించి అసలు సంగతి పట్టించుకోకుండానే కూలర్ రూమ్‌లోకి పరుగెత్తింది.

పక్క పోర్షన్ ఊర కుక్క అప్పటివరకు అక్కడ వున్న సైడు మురుగు కాల్వలో ఏ.సి. చల్లదనం అనుభవిస్తున్నదల్లా కడుపులో ఎలుకలు పరుగెత్తే సరికి అయిష్టంగానే లేచి వస్తూ, నారదని చూసింది.

అంతకుముందే నారద స్కూటర్ టైర్ మీద తన సహజ ధోరణిలో పాస్ పోసినందుకు రాయి పెట్టి ఒక్కట్టిచ్చిన నారద సంగతి గుర్తొచ్చి, ఇప్పుడు దొరికాడురా అనుకొని, ఒళ్లంతా కదిలేలా ఒక్క దులుపు దులిపి అక్కడే ఉంటే మళ్ళీ బుర్ర రామకీర్తన పాడిస్తాడనుకొని రయ్యిమని పరుగెత్తింది.

ఆ బురద నీళ్ళు ఒంటి మీద పడేసరికి వెంటనే స్పృహలోకి వచ్చిన నారదకు ముక్కుల దిరేలా వాసనొచ్చింది.

చుట్టూ చూసాడు.

మురుగు కాల్వలు, చెత్త కుండీలో కుక్కలు, పందులు, ఈగలు... ఎస్! తన ఇల్లే! మరేంటీ? మూసీనది పొంగి పొర్లుతున్న వాసన అనుకున్నాడు.

ఈలోపు అక్కడున్న మురుగు కాల్వలో దొర్లడానికి స్పీడ్‌గా వచ్చిన రెండు పందులు నారదను చూసి అంతకన్నా వేగంగా పరుగెత్తాయి. నారదకి డౌటొచ్చింది.

ఈ బిల్ దెబ్బకి నేను 'పోయి' దెయ్యమవలేదుగా? తన వైపు చూసుకున్నాడు. వాక్.... వాక్....

ఆ సౌండ్‌కి భార్యామణి బయటికొచ్చింది.

"వార్నాయనో! నాకు తెలీకుండా ఎవరితో తిరుగుతున్నారండీ? నెల తప్పినట్లున్నారు, నన్ను అన్యాయం చేసార్నాయనో..." అంటూ ఆరున్నొక్క రాగం మొదలెట్టింది.

"ఛ నోర్మూయ్!" అంటూ చుట్టు పక్కల అందరూ వచ్చి అదే అనుకుంటారని భయమేసి ధోని కొట్టిన సిక్సర్ లాగా వచ్చి బాత్రూంలో పడ్డాడు నారద.

✦ ✦ ✦

పురుగులా మంచం మీద దొర్లుతున్నాడు నారద.

నిద్ర రావడం లేదు. భయం, భయంగా టెలిగ్రామ్‌ని చూసినట్టు చూసాడు కరెంట్ బిల్‌ని.

వామ్మో! ఇంత బిల్లా? అదిరే గుండెని పెప్సి అడ్వర్టైజ్‌మెంట్ షారూక్ ఖాన్‌లా గట్టిగా పట్టుకున్నాడు.

నా జీతం సగంపైన ఈ కూలర్ వల్ల పోతుంది. శ్రీమతి, పిల్లలు రూమ్ ఏ.సి. పెట్టించమని గోల. ప్రెస్టేజ్ క్వశ్చన్ అయ్యింది. చుట్టు పక్కల అందరూ పెట్టుకొన్నారు. చావో, రేవో తేల్చుకోవాలన్నట్లు ఆలోచిస్తున్నాడు.

నారదకి ఠక్కున సూర్య ట్యూబ్‌లైట్‌లాగా తన చిన్నప్పుడు తాతమ్మ చెప్పిన మాట బుర్రలో ఛట్‌మని వెలిగింది.

"పూర్వకాలంలో మనుషులు, ఋషులు కోర్కెలు తీర్చుకోవడం కోసం తపస్సు చేసి దేవుడిని ప్రత్యక్షం చేసుకొనేవాళ్ళు అని"

వెంటనే షాప్‌కెళ్ళి దట్టమైన చెట్లు, చీమల పుట్టలు వున్న సీనరీలు తీసికొచ్చి గోడలకి అంటించాడు. క్రోటన్ మొక్కల కుండీలు, డెకరేషన్ మొక్కలు, లతలు తీసికొచ్చి గడ్డి, గాదంతో చీమలు దూరని చిట్టడవిని తలపిం





చేలా తయారుచేసాడు.

పక్కన స్టూల్‌పైన శివుడి పాటలు వున్న టేప్ రికార్డర్ పెట్టాడు. నోరు తడారకుండా పాకి స్థాన్ కెఫ్టెన్‌కు మల్లె నమలడానికి ఒక డజను చూయింగ్ గమ్‌లు జేబులో వేసు కున్నాడు.

టేప్ రికార్డర్ ఆన్ చేసి తను కూడా మధ్యలో పాడడం సిన్సియర్‌గా మొదలుపెట్టాడు.

✦ ✦ ✦

పరమేశ్వరుడు తన నివాసమైన (వేసవి విడిది) హిమాలయాల్లో శివతాండవం చేస్తు న్నాడు. పార్వతి ఇంద్రుడి కూతురి బారసాలకి వెళ్ళడానికి పట్టుచీర, నగలు ధరించి బయట వెయిట్ చేస్తున్న మేఘంపైన కూర్చుంది పార్వతి.

వెళ్ళిన కొద్ది సేపటికేపార్వతి స్పీడ్‌గా పరు గెత్తుకొచ్చేసింది.

శివుడు తాండవం ఆపి పార్వతి వంక చూసి– "అదేమి దేవి? అప్పుడే ఫంక్షన్ అయి పోయిందా? ఏమిటలా నడుస్తున్నావు?" పలక రించాడు శివుడు.

"ఏం చెప్పమంటారు నాథా! ఈ కైలాసం లో ఉంటే తెలియటం లేదు గానీ బయటకు వెళితే ఎండలు ఎలా మండిపోతున్నాయో తెలు స్తుంది స్వామీ...." పార్వతీ దేవి మాటలు పూర్తి కాకుండానే....

అప్పుడే స్టీరియో ఫోనిక్ సౌండుతో నారద తపస్సు వినబడింది శివుడికి.

శివుడికి వెంటనే నారద దగ్గరకు వెళ్లాలని పించింది.

అది చూసి పార్వతీదేవి "ఏమిటి స్వామీ! రెండు రోజుల తపస్సుకే అలా కరిగిపోతు న్నారు ఏమిటీ?" క్వశ్చన్ మార్క్ మొహం పెట్టి అడిగింది.

"లేదు దేవీ! ఈ కాలంలో (కలికాలం) ఎవరూ ఇంత సిన్సియర్‌గా నా గురించి తలచు కోవడంలేదు. అందుకని వెళ్లాల్సిందే..." అన్నాడు.

అనడమే తడవుగా...నారద ఇంటిలో ప్రత్యక్షమయ్యాడు కూడా.

కళ్ళు మూసుకుని చూయింగ్ గమ్ నోట్లో వుంచుకుని తపస్సు చేస్తున్న నారదని–

"నారదా! లే భక్తా!" మంద్రంగా పిలిచాడు. టేప్ రికార్డర్ ఆఫ్ చేసి కళ్లు తెరిచి చూచిన నారద ఎదురుగాస్వామిని చూసి తెలుగు సినిమా పాట పాడదామని నోరు తెరువ బోయాడు. కానీ అన్ని 'గమ్'లు నమిలేసరికి పళ్ళు గమ్‌లాగా అంటుకుపోయి నోరు తెరవ డానికి వీలవ లేదు.

"ఏంటి భక్తా నీ బాధ? అడిగాడు స్వామి.

"నాకు ఏ.సి ఇల్లు కరెంట్‌తో పనిలేనిది

కావాలి స్వామీ" కష్టపడి నోరుతెరిచి కోరిక చెప్పాడు నారద.

"నో! నాకే ఇల్లు లేదు, నీకెలా ఇవ్వను? అందులోను ఏ.సి ఇల్లు, నెవర్, నా వల్ల కాదు అంటూ మాయమైపోయాడు శివుడు.

✦ ✦ ✦

దేవలోకంలో విష్ణుమూర్తి ఏరియా అయిన పాల సముద్రం ఎండ వేడికి మరిగి ఆ పాలు విరిగి పెరుగైపోవడం స్టార్ట్ అయ్యింది.

✦ ✦ ✦

బ్రహ్మలోకంలో బ్రహ్మ, సరస్వతి వాడి పోయి వున్న కమలాల మీద కూర్చుని వున్నారు. సరస్వతీ దేవి బ్రహ్మ నాలుగు ముఖాల చెమటలను వన్ బై వన్ తుడుస్తుంది. తన చెమట తుడుచుకోవడానికి అవడం లేదు. చిరాకెత్తి వీణ కూడా వాయించడం లేదు.


సరస్వతి ఉన్నట్టుండి ఒక్క ఉదుటున కెవ్వు మని కేకపెట్టింది.

బ్రహ్మ అదిరిపడి "ఏంటి దేవీ? ఏమైంది?" ఆదుర్దాగా అడిగాడు.

"మీరు ఈ వేడికి వేడెక్కి ఏం చేస్తున్నారో చూసారా. మనిషి బాడీకి కోతి తల, ఏనుగు బాడీకి జిరాఫీ తల, కుక్క తలకి ఏనుగు తొండం అంటించి భూలోకంలో వదిలేస్తున్నారు." అరిచింది సరస్వతి.

బ్రహ్మ క్రిందకి వంగి భూలోకంలోకి చూసాడు.

"నిజమే సరస్వతీ. ఇప్పుడెలా?" తలలు పట్టుకొన్నాడు.



"ఏదో దారి చూడాల్సిందే" అంది సరస్వతి.

✦ ✦ ✦

శివుడు మాయమవగానే మరల తపస్సు ప్రారంభించిన నారదకు విష్ణుమూర్తి ప్రత్యక్ష మయ్యాడు.

"స్వామీ! మీరు అమాయకులు. మీ ఫ్రెండ్ శివుడు గరళం మింగగానే వంక పెట్టి హాయిగా ఏ.సి.పర్వతాలలో డాన్స్ చేస్తూ ఎంజాయ్ చేస్తున్నాడు. ఇది ఎంత వరకు న్యాయం? ఈ హీట్ బాధలు మీరూ పడాలా? ఆ ఏ.సీలో మీకు హక్కు లేదా?"

"దీని కోసమేనా నాకోసం తపస్సు చేసావు? కోపంగా అంటూ మాయమై పోయాడు విష్ణుమూర్తి.

✦ ✦ ✦

నలుగురూ సమావేశమయ్యారు.

బ్రహ్మ అన్నాడు– "అవును, భూలోక నారద చెప్పింది నిజమే, ఈ వేడికి మనం మాడి పోతుంటే శివుడు ఫ్యామిలీతో మంచు గదుల్లో వుంటున్నాడు చల్లగా... ఇదేం న్యాయం! ఆయన దగ్గరే తేల్చుకుందాం పదండి!"

వెంటనే నలుగురూ కలిసి శివుడి దగ్గరకు వెళ్ళారు. శివుడు బాధతో ఓ చిరునవ్వు నవ్వి అప్పుడే ఓ నిర్ణయం తీసుకుని మళ్ళీ నారద ముందు ప్రత్యక్షమయ్యాడు.

"భక్తా! నీ కోరిక నెరవేర్చకపోతే నీవేదో సృష్టిప్రళయం సృష్టించేట్లు ఉన్నావే! సరే! నీ కోరికేంటో చెప్పు?"

"చెప్పాను కదా స్వామీ! నాకు కరెంట్ ఖర్చు లేని ఏ.సీ చల్లదనం కావాలి!"

"తథాస్తు!"


అంతే! నారద మంచు కొండల్లో మంచం మీద పడుకుని ఉన్నాడు.


వామ్మో! వద్దు! వద్దు!! అంటూ గావు కేక పెట్టి దబ్బున కింద పడ్డాడు. కళ్ళు తెరిచి చూస్తే... మంచం కింద ఉన్నాడు. ఎదురుగా లంగా, చీర కుచ్చిళ్ళుపైకి పెట్టి పిడికిలి బిగించి వున్న భార్యామణి కనపడింది.

"ఏ.సి.రూమ్ కావాలని పగటికలలు కంటున్నారా" అని అరుస్తోంది కోపంగా.


తల బొప్పిని తడుముకున్నాడు నారద బాధతో.

(హాస్యానందం, జూన్ 2006)













నవ్వుల రారాజు ఫ్లాష్‌బ్యాక్

చార్లీచాప్లిన్ దగ్రేట్!

విష్ణుభొట్ల రామకృష్ణ

ఫోన్: 9 4 4 0 6 1 8 1 2 2

ప్రపంచం మొత్తం మీద ఎందరో అభిమానులు ఉన్నా, తను ఎందరికో తెలిసినా, తనకు మాత్రం ఎవ్వరు తెలియరనీ విశ్వసించేవాడు. ఒక విధంగా చెప్పాలంటే తత్వజ్ఞానం తెలిసిన ఋషిలా ప్రవర్తించేవాడు. సర్వం పరిత్యజించి తిరిగే సన్యాసిలా వుండేవాడు. ఎప్పుడు ఏదో ఆలోచన! ఒంటరితనం...! గమ్యం తెలియని నావికుడిలా... నిరాశ, నిస్పృహల నడుమ చాప్లిన్ తన జీవితాన్ని చాలాకాలం ఒంటరిగానే గడిపాడు. ఆయన ఎప్పుడు ఒంటరిగా వుండటానికే ఇష్టపడేవాడు. అందుకోసం ఆయన న్యూయార్క్ నగరంలో ఒక్కడు ఒంటరిగా తిరిగేవాడు.

న్యూయార్క్ నగరం మొత్తం పిచ్చివానివలె తిరిగి, తిరిగి రెండురోజులకో, మూడురోజులకో ఒకసారి హోటల్ రూంకు చేరేవాడు.

దీనివల్ల అతను తను పొందిన కష్టాన్ని మరిచిపోయేవాడు. తన బాధలను మరచిపోయేందుకు చాప్లిన్ ఎంచుకొన్న మార్గం ఇలా ఒంటరిగా గడపటం.

బాధలను మరిచిపోవటానికి చాలమంది మాదక ద్రవ్యాలను సేవించటమో మత్తుపదార్థాలు సేవించటమో చేస్తారు. కాని చాప్లిన్ మాత్రం వైరాగ్యాన్ని కోరుకొన్నాడు.

ఇలా ప్రజలనుండి తప్పించుకు తిరుగుతున్నా, కొంతమంది ఆయన్ని గుర్తుపట్టేవారు. ఆయనతో మాట్లాడటానికి, ఆయన సంతకం తీసుకొనేందుకు హోటల్ బయట కాపలా కాయసాగారు.

ఈ విధంగా చాప్లిన్ తనకు తెలియకుండా తాను గొప్ప వ్యక్తిగా గుర్తింపు పొందాడు.



కొన్ని సంఘటనలు వ్యక్తుల జీవితాలను మలుపు తిప్పుతాయి. ఆ మలుపు వల్ల కలిగే ఆనందాన్ని అనుభవించటానికి వారు ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తారు. అనేక విధాలుగా తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తారు.

కాని చాప్లిన్ మాత్రం తన జీవితాన్ని మలుపు తిప్పిన, సంపద ఒక్కసారిగా వచ్చినా ఎటువంటి సంతోషాన్ని పొందలేదు సరికదా ఆ ఆనందాన్ని వ్యక్తపరచలేదు. మ్యూచ్‌వల్ కంపెనీవారు చాప్లిన్‌తో నూటయాభై వేల డాలర్లకు ఒప్పందం కుదుర్చుకొన్నట్లు పత్రికల్లో ప్రముఖంగా ఫోటోలతో ప్రదర్శించారు.

ఆ వార్త అప్పట్లో సంచనలనం సృష్టించింది.

ఆ వార్తను అప్పట్లో టైమ్స్ భవనం మీద విద్యుత్ దీపాలతో చాప్లిన్ మ్యూచ్‌వల్ కంపెనీలకు కుదిరిన ఒప్పందం ఖరీదు సంవత్సరానికి 6,70,000 డాలర్లు అని ప్రదర్శించింది.

ఈ వార్తను చదవటానికి, ఎంతోమంది జనం గుంపులు, గుంపులుగా టైమ్స్ భవనం వద్దకు చేరుకొని దీనిగురించి చర్చించుకోసాగారు.

తన జీవితానికి సంబంధించిన వార్త, ప్రముఖవార్తగా ప్రదర్శించబడి ప్రజలు దానిగురించి చర్చించుకొంటుంటే చాప్లిన్ మాత్రం తాను నివశించే హోటల్ గదిలో ఒంటరిగా, సుదీర్ఘమైన ఆలోచనలో, నిర్లిప్తంగా వుండిపోయాడు.

తన ఆనందాన్ని కాని తన ఉత్సాహాన్ని

అస్సలు ప్రదర్శించలేదు. ఇదే చాప్లిన్ యొక్క గొప్పతనం. జీవితంలో ఎంతో కష్టపడినా, ఆ బాధలను అనుభవించాడు. అలాగే తన జీవితం లో ఏనాడు చూడని ధనాన్ని ఒక్కసారి చూసిన ఆనందాన్ని వ్యక్తం చేయలేదు. నిత్యం తాను ఏ విధంగా వుండేవాడో అదేవిధంగా వున్నాడు.

కష్టానికి వెరవలేదు. సుఖానికి పొంగిపోలేదు.

భగవద్గీతలో చెప్పినట్లు కష్టసుఖాలను సమానంగా చూసేవాడు యోగి అన్నట్లు. కష్టసుఖాలను సమానంగా చూశాడు చాప్లిన్. అందుకే చాప్లిన్ జీవితంలో ఎంత కష్టం వున్నా... సుఖంలో కూడా కష్టాలనే కోరుకున్నాడు. అనుభవించాడు చాప్లిన్.

చాప్లిన్ హాస్యం అతని సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడ యాదృచ్ఛికంగా జరిగింది. అది యాదృచ్ఛికమే అయినా ఆ సంఘటనలు అతని జీవితంలో మరపురాని సంఘటనలుగా నిలిచి పోయాయి.

అటువంటి సంఘటనలలో ఒకటి–

సినిమాలలో ఎప్పుడు హడావిడిగా, బిజీగా వుండే చాప్లిన్ ఒకనాడు న్యూయార్క్‌నుండి లాస్‌ఏంజిల్స్‌లోని అలెగ్జాండ్రియా హోటల్లో బస చేసిన రోజుల్లో అక్కడి హోటల్‌లోని కౌంటర్‌క్లర్క్ ఒక ఉత్తరాన్ని ఇచ్చాడు.

ఆ ఉత్తరం ప్రముఖ సినీ తార, అందాలరాశి, నటులలో అగ్రశ్రేణి నటీమణి అయిన కుమారి మాడేఫీల్ నుండి వచ్చింది.

ఆ ఉత్తరం సారాంశం ఏమిటంటే– ఆనాటి ప్రసిద్ధ నాట్యతార పావ్‌లోవాకు విందు ఇస్తున్న సందర్భంగా చాప్లిన్‌కు ప్రత్యేక ఆహ్వానం అది.

